నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ శుక్రవారం 29-1-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 153 పేజీలు: 4 వెల: రూ.1/-

లాక్‌డౌన్ మార్గదర్శకాలు మరోమారు పొడిగింపు

ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ మార్గదర్శకాలను కేంద్రం మరోసారి పొడిగించింది. నవంబర్‌లో ఇచ్చిన మార్గదర్శకాలను ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులను జారీ చేసింది.

దేశంలో కరోనా కేసులు తగ్గుముఖం పట్టడం, వ్యాక్సినేషన్ ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుండటంతో మరిన్ని సడలింపులు ఇచ్చింది. ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి వచ్చే కొత్త మార్గదర్శకాలను ఆయా శాఖలు విడుదల చేస్తాయని ప్రకటించింది. ప్రస్తుతం 50శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్న సినిమా థియేటర్లు ఇకనుంచీ అంతకన్నా ఎక్కువ సామర్థ్యంతో తెరుచుకోవచ్చని కేంద్రం తెలిపింది. స్విమ్మింగ్ పూల్స్‌కు వెళ్లేందుకు అందరికీ అనుమతిచ్చింది. కంటైన్‌మెంట్ జోన్‌ల వెలుపల అన్ని కార్యకలాపాలకూ ఓకే చెప్పింది. అన్ని రకాల ఎగ్జిబిషన్ హాళ్లకు పర్మిషన్ ఇచ్చింది. ఇక సామాజిక, ఆధ్యాత్మిక, క్రీడా, సాంస్కృతిక సభలు, సమావేశాలకు ప్రస్తుతం 200 మందికి మాత్రమే అనుతిచ్చిన కేంద్రం ఇప్పుడు ఆ నిబంధనలను సడలించింది. ఆయా రాష్ట్రాల మార్గదర్శకాలకు అనుగుణంగా అనుమతికి అవకాశం కల్పించింది. అలాగే?అంతర్జాతీయ విమాన సర్వీసులపై పౌర విమానయాన శాఖ కేంద్రహోం శాఖతో పరిస్థితులపై సమీక్షించి నిర్ణయం తీసుకోనుంది. 65 ఏళ్లు పైబడినవారు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, గర్భిణులు, పదేళ్ల లోపు చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. కంటైన్‌మెంట్ జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

పాఠశాల విద్యార్థులకు మాస్కులు,శానిటైజర్లు

అధికారులకు అందచేసిన మంత్రి తలసాని

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): వచ్చే నెల 1వ తేదీ నుండి తెలంగాణలో పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో.. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విద్యార్థులకు మాస్కులు ,శానిటైజర్లు అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో 55 వేల మాస్కులు, శానిటైజర్‌లను జిల్లా విద్యాధికారి రోహిణి, ఇంటర్ బోర్డ్ జిల్లా విద్యాధికారి జయప్రదలకు మంత్రి తలసాని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 1 నుంచి 9, 10 తరగతులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలు ఓపెన్ చేయాలని కోరారు. స్కూల్స్‌లో కరెంటు సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నాం. 55 వేల మంది విద్యార్థులకు రెండు మాస్కులు, సానిటైజర్లు అందజేస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం అందరికి అండగా ఉంటుంది. ఎవరు అధైర్య పడొద్దు అని తలసాని పేర్కొన్నారు. కరోనా సోకకుండా భద్రతా చర్యలు తీసుకున్నామని అన్నాం.

త్వరలోనే నిరుద్యోగ భృతి : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జనవరి 28: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే నిరుద్యోగ భృతి ప్రకటించవచ్చు అని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు శుభవార్త చెప్పారు. సీఎం కేసీఆర్ త్వరలోనే నిరుద్యోగ భృతి ప్రకటించవచ్చన్నారు. ఇప్పటికే లక్ష 31 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లుగా తెలిపారు. త్వరలోనే మరో 50 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

7 వేల నుంచి 14 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి..

విద్యుత్ ఉద్యోగుల కృషితో రాష్ట్రంలో 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని 14 వేలకు పెంచగలిగినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం ఎక్కడా కరెంట్ సమస్య లేదన్నారు. భవిష్యత్తులో ఇక కరెంట్ పోదని ఖచ్చితంగా చెప్పగలమన్నారు. గతంలో అన్ని రంగాలకు కరెంట్ సమస్య తీవ్రంగా ఉండేదన్న కేటీఆర్.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో వీటన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నట్లు చెప్పారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో రెండో స్థానం..

సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని కేటీఆర్ అన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. దేశంలో పరిశ్రమలకు సరిపడా కరెంట్ ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణే మాత్రమేనన్నారు. అన్ని రంగాలకు నాణ్యమైన కరెంటు ఇస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ కార్మికుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ఎక్కడా లోటులేకుండా ప్రతిరంగానికి సీఎం కేసీఆర్ న్యాయం చేశారన్నారు.

మద్యం మత్తులో బుల్లితెర నటుడి వీరంగం

ఇద్దరు మహిళలపై దౌర్జన్యం..పోలీస్ కేసు నమోదు

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): మద్యం మత్తులో బుల్లితెర నటుడు సమీర్ అలియాస్ అమర్ వీరంగం సృష్టించాడు. తాగిన మైకంలో ఇద్దరు మహిళలపై దౌర్జన్యానికి దిగాడు. రాత్రి 9 గంటలకు మహిళల ఇంటికెళ్లి మరీ వేధించాడు. అసభ్య పదజాలంతో మహిళలను సమీర్ దూషించాడు. అప్పుగా తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించాలన్నందుకు ఇలా రెచ్చిపోయాడని బాధితులు చెబుతున్నారు. సమీర్‌తో పాటు మరో నలుగురు దాడికి పాల్పడ్డారు. మణికొండలో జరిగిన ఈ ఘటనపై ఆ మహిళలిద్దరూ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఐదు లక్షల రూపాయిలు నగదు అప్పుగా తీసుకుని.. డబ్బులివ్వమని అడిగితే రౌడీయిజం చేస్తున్నాడంటూ ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. సమీర్ నుంచి తమకు ప్రాణహానీ ఉందని మహిళలు పోలీసులకు చెప్పడంతో కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నారు. ఆ మహిళలిద్దరూ తమ దగ్గర సమీర్ డబ్బులు తీసుకున్నాడని చెబుతుండగా ఆయన మాత్రం మరోలా చెబుతున్నాడు. శ్రీవిద్య, స్వాతి, లక్ష్మీ కలిసి మణికొండలో బోటిక్ వ్యాపారం నిర్వహించేవారు. కొన్ని కారణాలవల్ల స్వాతి ఆ వ్యాపారం నుంచి తప్పుకుంది. స్వాతికి రావాల్సిన కొన్ని వస్తువులు తిరిగి ఇవ్వకపోవడంతో గత రాత్రి సమీర్‌తో కలిసి స్వాతి.. శ్రీవిద్య ఇంటికి వెళ్లింది. శ్రీవిద్య ఇంట్లో మాటా మాట పెరిగి అది కాస్త గొడవకు దారి తీసింది. ఈ క్రమంలో శ్రీవిద్య, లక్ష్మీపై దౌర్జన్యానికి దిగాడు. అంతేకాదు ఆయనతో పాటు ఉన్న మిత్రులు కూడా ఆ మహిళలపై దాడికి తెగబడేంత పనిచేశారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఇరువురి ఫిర్యాదులపై కేసులు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. సమీర్ సీరియల్ నటుడు. కోయిలమ్మ సీరియల్‌లో హీరోగా నటించాడు.

రెండురోజుల్లో వర్షం కురిసే అవకాశం

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): రానున్న రెండు రోజుల్లో తమిళనాడులో వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు చెన్నై వాతావరణ పరిశోధన దక్షిణ మండల కేంద్రం అధ్యక్షుడు బాలచంద్రన్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాల సీజన్ ముగిసిన్పటికీ, తమిళనాడు, పుదుచ్చేరిలో పొడి వాతావరణం, కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురుస్తుందని, అలాగే, 29, 30 తేదీల్లో దక్షిణ జిల్లా సముద్రతీర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. చెన్నై, శివారు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతంగా వుంటూ గరిష్ట ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ నమోదవుతాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రాల్లో విస్తరణకు ఆప్ సిద్ధం

రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తామన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా చారిత్రాత్మక విజయాన్ని సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ.. ఇప్పుడు ఇతర రాష్ట్రాలలో విస్తరణకు సిద్ధమవుతున్నది. వచ్చే రెండేండ్లలో ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్ సహా 6 రాష్ట్రాలకు జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. ఆప్ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పార్టీ అధిపతి అరవింద్ కేజీవ్రాల్ ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆప్ గతంలో గుజరాత్, గోవా, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టింది. పంజాబ్‌లో గణనీయమైన సంఖ్యలో ఎమ్మెల్యేలు గెలుపొందారు. అక్కడ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్నది. రాజకీయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ 6 రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ బాగా రాణించి ఓట్లు, సీట్ల శాతం సాధించినపక్షంలో జాతీయ పార్టీ రికార్డును కూడా పొందే అవకాశాలు ఉన్నాయి. 403 అసెంబ్లీ స్థానాలు ఉన్నందున ఉత్తర ప్రదేశ్ ఎన్నికలు.. రాజకీయ హోదా పరంగా అన్ని పార్టీలకు చాలా ముఖ్యమైనవి. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్‌తోపాటు గుజరాత్, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, గోవా రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇంకా ఏడాది సమయం ఉన్నందున ఇప్పటినుంచే ఆయా రాష్ట్రాల్లో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రణాళికలను ఆప్ నాయకత్వం సిద్ధం చేస్తున్నది. అదేవిధంగా వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని పంచాయతీలకు జరుగనున్న ఎన్నికల్లో కూడా తమ అభ్యర్థులను నిలుపాలన్న యోచనలో ఆప్ ఉన్నది. ఈ విషయాన్ని ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ వెల్లడించారు. ఎన్నికలను సీరియస్‌గా తీసుకొన్న కేజీవ్రాల్.. అక్కడ ఎన్నికల పరిశీలకుడిగా ఢిల్లీ ప్రభుత్వ క్యాబినెట్ మంత్రి రాజేంద్ర పాల్ గౌతమ్‌ను నియమించారు.

ఇటీవల ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా లక్నో వెళ్ళిన సమయంలో అక్కడ రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. నిజానికి మనీష్ సిసోడియా ప్రభుత్వ పాఠశాలను సందర్శించాలని ముందుగా భావించారు. అయితే, యూపీ పోలీసులు శాంతిభద్రతల సమస్య అని పేర్కొంటూ సిసోడియాను ఆ స్కూలుకు వెళ్లకుండా నిలువరించారు. ఈ ఎపిసోడ్ అనంతరం రెండు పార్టీల నాయకుల మధ్య బలమైన వాగ్వాదం కొనసాగింది. తాము స్కూల్‌ను సందర్శిస్తే యూపీ ప్రభుత్వం పనితీరు బట్టబయలు అవుతుందని భయపడటం వల్లనే శాంతిభద్రతల సమస్యగా పేర్కొన్నారని సిసోడియా విమర్శించారు. ఏది ఏమైనప్పటికీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ప్రత్యర్థిగా మారేందుకు ఆప్ గత కొన్నాళ్లుగా పావులు కదుపుతున్నది. వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చి నెలలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పంచాయతీ ఎన్నికల నుంచే రిహార్సల్స్ చేపట్టడం విశేషం.

రైతు నేతలకు ఢిల్లీ పోలీసుల నోటీసులు

ఒప్పంద ఉల్లంఘనలపై సమాధానం ఇవ్వాలని ఆదేశాలు

దేశం విడిచి పోకుండా తాఖీదు

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): గణతంత్ర దినోత్సవం నాడు ఢిల్లీలో నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీకి సంబంధించి ముందుగా చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించడంపై కీలక రైతుల నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లోగా తమకు సమాధానం చెప్పాలని ఆదేశించారు. స్వరాజ్ ఇండియా అధ్యక్షుడు యోగేంద్ర యాదవ్, బల్దేవ్ సింగ్ సిర్సా, బల్బీర్ ఎస్. రాజేవల్ సహా 20 మంది నాయకులు నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు. కాగా ఇప్పటికే డీసీపీ చిన్మయ్ బిస్వాల్ నుంచి సంయుక్త్ కిసాన్ మోర్చా దర్శన్ పాల్‌కి నోటీసులు వెళ్లాయి. మంగళవారం రైతుల ట్రాక్టర్ ర్యాలీ సందర్భంగా ముందుగా నిర్ణయించిన మార్గాల్లో రాకుండా ఒప్పందాన్ని ఉల్లంచడంపై దర్శన్‌పాల్, ఆయన అనుచరులపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలంటూ డీసీపీ సదరు నోటీసుల్లో పేర్కొన్నారు. అలాగే దేశం విడిచి వెళ్లరాదని నోటీసులు ఇచ్చారు. ఇదిలావుంటే ట్రాక్టర్ పరేడ్ సందర్భంగా చెలరేగిన హింసలో గాయపడిన పోలీసులను గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా పరామర్శించారు. ఈ నెల 26న జరిగిన హింసలో దాదాపు 400 మంది పోలీసులు గాయపడ్డారు. ఈ క్రమంలో గాయపడ్డ పోలీసుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు అమిత్ షా షుఫ్రుత్ ట్రామా సెంటర్, తీరత్ రామ్ హాస్పిటల్‌ను సందర్శించారు. ఇప్పటికే కిసాన్ ర్యాలీలో చోటు చేసుకున్న హింసపై ఢిల్లీ పోలీసులు 25 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసుల విచారణలో భాగంగా 19 మందిని అరెస్టు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.

వేగంగా కొవిడ్ వ్యాక్సినేషన్ జరుపుతున్న దేశంగా భారత్

న్యూఢిల్లీ, జనవరి 28: కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రారంభించిన కొవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ జోరుగా సాగుతున్నది. 10 లక్షల మందికి వేగంగా వ్యాక్సిన్ అందించిన దేశంగా భారత్ కొత్త రికార్డును నెలకొల్పింది.

కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు రెండు రకాల వ్యాక్సిన్లు ఇచ్చేందుకు భారత ప్రభుత్వం అనుమతించింది. జనవరి 16 నుంచి దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా.. ఇప్పటివరకు దాదాపు 25 లక్షల మందికి వ్యాక్సిన్ ఇచ్చినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

వ్యాక్సిన్ వేయడం ప్రారంభించిన తొలి ఆరు రోజుల్లోనే భారతదేశం వ్యాప్తంగా మిలియన్ మందికి (10 లక్షలు) అందించారు. 10 లక్షల మందికి వ్యాక్సిన్ వేసేందుకు అమెరికాకు 10 రోజులు, స్పెయిన్‌కు 12 రోజులు, ఇజ్రాయెల్‌కు 14 రోజుల సమయం పట్టగా.. బ్రిటన్ 18 రోజులు, ఇటలీ 19 రోజులు, జర్మనీ 20 రోజులు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 27 రోజుల సమయాన్ని తీసుకున్నారని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషన్ తెలిపారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను విజయవంతంగా చేపట్టడంలో రాజస్థాన్, ఒడిశా, హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు ముందంజలో ఉండగా.. ఈ రాష్ట్రాల్లో 35 శాతం కరోనా హెల్త్‌కేర్ వర్కర్లకు వ్యాక్సిన్ అందించారని ఆయన వెల్లడించారు. ఢిల్లీ, మహారాష్ట్రల్లో కూడా విజయవంతంగా వ్యాక్సిన్ ఇస్తున్నప్పటికీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. తమిళనాడు, ఢిల్లీ, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో ఇప్పటివరకు 21 శాతం వ్యాక్సినేషన్ పూర్తయిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, జనవరి 28 నాటి దేశవ్యాప్తంగా 25,07,556 మందికి కొవిడ్ వ్యాక్సిన్లు వేశారు. కాగా, ప్రస్తుతం దేశంలో కేవలం 1,75,000 కేసుల మాత్రమే నమోదై ఉన్నాయి. కేరళలో 72 వేలు, మహారాష్ట్రలో 44 వేల కేసులు ఇంకా యాక్టీవ్‌గా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

చిన్నారుల అదృశ్యంపై హైకోర్టు విచారణ

సాంకేతికతను వినియోగించుకోవాలని సూచన

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో చిన్నారుల అదృశ్యంపై హైకోర్టులో విచారణ చేపట్టింది. అదృశ్యం, వ్యభిచారానికి సంబంధించిన 8 ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై న్యాయస్థానం విచారణ జరిపింది.

చిన్నారుల ఆచూకీ కోసం సాంకేతికత వినియోగించాలని సూచించింది. ముఖ కవళికలు గుర్తించే పరిజ్ఞానం వాడాలని పేర్కొనగా.. రాష్ట్రంలో దర్శన్ కార్యక్రమం అమలవుతోందని అడ్వొకేట్ జనరల్ హైకోర్టు దృష్టికి తెచ్చారు. అదృశ్యం వివరాలను అన్ని రాష్ట్రాలతో పంచుకోవాలన్న హైకోర్టు.. కేంద్రాన్ని సుమోటో ప్రతివాదిగా చేర్చింది. కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించాలని ఉన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. జిల్లాల్లో బాలల సంక్షేమ కమిటీల ఏర్పాటులో జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన హైకోర్టు.. 2 వారాల్లోగా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. చిన్నారుల అదృశ్యం కేసు విచారణ ఏప్రిల్ 15కి వాయిదా వేసింది.

వూహాన్‌లో ప్రపంచ ఆరోగ్ సంస్థ ప్రతినిధులు

కరోనా వైరస్ ఆనవాళ్లపై అధ్యయనం

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ ఆనవాళ్లు గుర్తించేందుకు చైనాలోని వుహాన్ నగరానికి వెళ్లిన ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుల క్వారంటైన్ గడువు ముగిసింది. 13 మంది సభ్యులు డబ్ల్యూహెచ్‌వో బృందం ఇక వుహాన్‌లో వైరస్ పుట్టుకపై సర్వే చేయనున్నారు. జనవరి 14వ తేదీన వుహాన్ చేరుకున్న శాస్త్రవేత్తలు.. రెండు వారాల పాటు క్వారెంటైన్‌లో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రాణాలు తీసిన కరోనా మహమ్మారి తొలుత చైనాలోని వుహాన్‌లో ప్రత్యక్షమైన విషయం తెలిసిందే. అయితే ఆ వైరస్ పుట్టుకపై స్టడీ చేసేందుకు వెళ్లిన డబ్ల్యూహెచ్‌వో బృందం .. అక్కడి పరిశోధనా కేంద్రాలు, హాస్పిటళ్లు, సీ ఫుడ్ మార్కెట్లలో ప్రజల్ని ఇంటర్వ్యూ చేయనున్నారు. అయితే చైనా అధికారులు ఇచ్చిన ఆధారాల ప్రకారమే పరిశోధన జరగనున్నది. అంతర్జాతీయ వైరాలజీ శాస్త్రవేత్తల అనుమతి కోసం డబ్ల్యూహెచ్‌వో, చైనా మధ్య పలు దఫాలు చర్చలు జరిగాయి. ఆ తర్వాతే సైంటిస్టులకు వుహాన్ వెళ్లేందుకు అనుమతి దక్కింది. వుహాన్‌లో ఐసోలేషన్‌లో ఉన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ శాస్త్రవేత్తలు.. తరుచూ వీడియో కాల్స్ ద్వారా ఒకరికి ఒకరు టచ్‌లో ఉన్నారు. చైనా సైంటిస్టులతోనూ డబ్ల్యూహెచ్‌వో బృందం మాట్లాడింది. అయితే గురువారం రోజున క్వారెంటైన్ గడువు ముగిసిన వెంటనే ఆ శాస్త్రవేత్తలు సర్వే కోసం బస్సు ప్రయాణం చేశారు. క్వారెంటైన్ ముగిసినట్లు ఆ శాస్త్రవేత్తలు తమ ట్విట్టర్‌లో ద్రువపత్రాలను పోస్టు చేశారు.

గొర్రెల పెంపకందారులకు అండ

నష్టపరిహారం చెక్కులు అందచేసిన మంత్రి

సిద్దిపేట,జనవరి28(ఆర్ఎన్ఎ): గొర్రెల పెంపకందారులకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అండగా నిలిచారు. గజ్వేల్– కోమటి బండ శివారులో గతేడాది ఆగస్ట్ 27న జరిగిన రోడ్డు ప్రమాదంలో 117 గొర్రెలు, మేకలు మృత్యువాతపడ్డాయి. దీంతో గొర్రెలకు బీమా సౌకర్యం లేకపోవడంతో గొర్లకాపరులు జీవనోపాధి కోల్పోయి మంత్రి హరీశ్‌రావును కలిసి ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. స్పందించిన ఆయన జాతీయ విపత్తు నిర్వహణ కింద ప్రతి గొర్రెకు దాదాపు రూ.3వేల చొప్పున్న ఎక్స్ గ్రేషియా మంజూరు చేయించారు. ఈ మేరకు గజ్వేల్ ఐఓసీలోని సీ బ్లాక్‌లో గురువారం ఆరుగురు బాధితులకు రూ.3.42లక్షల చెక్కులను మంత్రి అందజేశారు. భిక్షపతి అనే రూ.78వేలు, శ్రీనివాస్‌కు రూ.90వేలు, రాములుకు రూ.57 వేలు, నర్సింలుకు రూ.45వేలు, కిష్టమ్మకు రూ.12వేలు, స్వామికి రూ.60వేల చొప్పున పరిహారం అందించారు. ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి, ఆర్డీఓ విజయేందర్ రెడ్డి, పశు సంవర్ధకశాఖ శాఖ జిల్లా అధికారి సత్యప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్తలకు సేవా శిరోమణి అవార్డుల ప్రదానం

కరోనా కష్టకాలంలో పేదలను, వలస కూలీలను ఆదుకున్న సామాజిక కార్యకర్తలకు సేవా శిరోమణి అవార్డులను మంత్రి హరీశ్ రావు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే మంచి పనులే శాశ్వతమన్నారు. కొవిడ్ కష్టకాలంలో మంచి కార్యక్రమాలు చేపట్టారంటూ అభినందించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా, ఎంత ఆస్థి ఉన్నా మిగిలేది మంచి తనమేనని, జీవితం శాశ్వతం కాదని, చేసిన మంచి పనులే శాశ్వతమని చెప్పుకొచ్చారు. సామాజిక కార్యకర్త విష్ణు జగతి, అతని బృందం సొంత డబ్బులు వెచ్చించి కరోనా సమయంలో పేదలు, వలస కూలీల ఆకలిని తీర్చారని కొనియాడారు. ఇక్కడ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, గొల్ల కురుమల రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి యాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రోల్ మోడల్‌గా గజ్వేల్ పట్టణం

–సీఎం కప్ ఫుట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవంలో మంత్రి హరీష్

సిద్దిపేట,జనవరి28(ఆర్ఎన్ఎ): గజ్వేల్ పట్టణం అన్ని రంగాల్లో రోల్ మోడల్‌గా నిలిచిందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించారు. గౌరవ వందనం అనంతరం క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ మంచి స్పోర్ట్స్ హబ్ కావాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ హబ్ కోసం డీపీఆర్ సిద్ధం చేసి ప్రతిపాదన పంపాలని రాష్ట్ర స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లను మంత్రి ఆదేశించారు. ఆటలు ఆడితే.. దవాఖానకు పోయే అవసరం ఉండదన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం.. సూక్తి నిజం చేయాలంటే పిల్లలను ఆటలు ఆడించాలని పేర్కొన్నారు. క్రీడలకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యతను ఇస్తారని, గ్రామీణ క్రీడలకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు స్పోర్ట్స్ హబ్ లు వచ్చేలా కృషి చేస్తామన్నారు. గజ్వేల్‌లో జరిగే ఫుట్ బాల్ పోటీల్లో క్రీడాకారులు జాతీయస్థాయిలో ఎదిగేలా తమ ప్రతిభను కనబర్చాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ మేరకు మైదానంలో కాసేపు స్పోర్ట్స్ కమిటీ చైర్మన్లు వంటేరు ప్రతాప్ రెడ్డి, ఉప్పల చైర్మన్ వెంకటేశ్వర్లు, మంత్రి ఫుట్ బాల్ ఆడారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ శ్రీనివాస్ గుప్తా, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కరోనా నిబంధనల ఉల్లంఘన

–తైవాన్ వ్యక్తికి భారీగా జరిమానా

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): వ్యాపార పర్యటన పూర్తిచేసుకుని చైనా నుంచి తైవాన్ చేరుకున్న ఓ వ్యక్తి.. కొవిడ్ నిబంధనలు పాటించకపోవడంతో అతడికి భారీ జరిమానా విధించారు. చైనా నుంచి రాగానే స్వీయ నిర్బంధంలో ఉండాలని తైవాన్ అధికారులు ఆయనను ఆదేశించినా పట్టించుకోకుండా బయటకు రావడంతో ఆయనపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. మధ్య తైవాన్‌లోని తైచుంగ్‌లో నివసిస్తున్న ఓ వ్యక్తి వారం క్రితం చైనా నుంచి తైవాన్‌కు తిరిగొచ్చాడు. దాంతో ఆయనను స్వీయ నిర్బంధంలో ఉండాలని అధికారులు ఆదేశించారు. నిబంధనల ప్రకారం ఆయన 14 రోజులు నిర్బంధంలో ఉండాలి. అయితే, కారు చెడిపోయిందన కారణంతో మూడు రోజుల్లో ఏడు సార్లు ఆయన బయటకు వచ్చాడు. పొరుగువారితో ఘర్షణ కారణంగా ఈ విషయం పోలీసుల వరకు వెళ్లింది. దాంతో వారు పోలీసులక

రైతు ఉద్యమం వెనక అదృశ్య శక్తులు ?

నేటినిజం
శుక్రవారం 29-1-2021

రైతుల ఉద్యమం పక్కదారి పట్టింది. వారి లక్ష్యం వ్యవసాయ చట్టాల రద్దు కాదన్న విషయం తేలిపోయింది.

వారు ఇంకా ఏదో ఆశిస్తున్నారని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనలు రుజువు చేశాయి. నిజానికి వారు వ్యవసాయ చట్టాల రద్దు కోరుకుని ఉంటే ఇప్పటికే ప్రభుత్వం ఆ దిశగా కొంత ముందడుగు వేసింది. సుప్రీకోర్టు కమిటీ వేసి చర్చలు జరపాలని సూచించింది. కానీ రైతుల ముసుగు లో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని అర్థం అవుతోంది.

గణతంత్ర దినోత్సవాన ట్రాక్టర్ ర్యాలీకి అనుమతించినా ఎందుకు హింసకు దిగారన్నది రైతు ఉద్యమ నేతలు చెప్పాలి. ఎవరో కొందరు తమ ఉద్యమంలోకి జొరబడ్డారని చెప్పడం ద్వారా తప్పించుకోలేరు. ఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్ జరుగుతున్న వేళ రైతుల ట్రాక్టర్ల ర్యాలీ హింసాత్మకంగా మారడం చూస్తే వారి ఉద్యమం దారితప్పిందని, దాని వెనక ఏదో కుట్ర ఉందని అర్థం అవుతోంది. దీనివెనక విదేశీ,స్వదేశీ శక్తులు ఉవరు ఉన్నా ఏరి పారేయాల్సిందే. ఈ ఘటన తరవాత రైతులు చర్చలకు రావాల్సిందే. తమ మూర్ఖపు పట్టు వీడి ఢిల్లీని వదిలి వెళ్లాలి. వారి వల్ల ఇప్పటికే ఢిల్లీతో పాటు రాజధాని చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి ఉద్యమానికి లక్ష్యం లేదన్నది కూడా తేలిపోయింది. కేవలం కేంద్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర సాగుతోందిన తాజా ఘటనలు రుజువు చేస్తున్నాయి. చట్టాల రద్దు తప్ప మరే ప్రతిపాదనలైనా పరిశీలించేందుకు సిద్ధమని ప్రభుత్వం స్పష్టంగా తెలియచేసింది.

కొన్ని సవరణలను స్వయంగా ప్రభుత్వమే వారి ముందుంచింది. ఏడాదిన్నర నుంచి రెండేండ్ల వరకు చట్టాల అమలు ఆపేందుకు కూడా కేంద్రం సిద్ధపడింది. రైతుల ఉద్యమం పట్ల గతంలో ఏ ప్రభుత్వమూ చూపనంతా సహనంతో మోడీ సర్కారు వ్యవహరిస్తోంది. సుప్రీం కూడా రైతులకు అనుకూలంగానే నిర్ణం తీసుకుంది. దానిని కూడా తప్పుపట్టడం ద్వారా రైతులు తమ పరిధిని దాటారని చెప్పొచ్చు. వ్యయసాయాన్ని కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారన్న వాదనలో పసలేదు. ఎందుకంటే బడాకంపెనీలు చేరితేనే ఏ రంగంమైనా మనుగడ సాగిస్తాయి. దేశంలోనే కాదు ప్రపంచంలోనే చిన్న గుండుసూది నుంచి అన్ని వస్తువులను బడ కంపెనీలు తయారు చేస్తున్నాయి. వారివల్లనే ఉపాధి, ఉద్యోగాలు వస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా రైతులకు వచ్చిన నష్టం ఏమీ లేదు. వారు చేస్తున్న ఆహారపదార్థాలనే ఇప్పుడు ప్రపంచం వినియోగిస్తోంది. ఈ దశలో నిజాలు మరచి కార్పోరేటీకరణ పేరుతో వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరడం అర్థం లేని విషయంగా కనిపిస్తోంది. చట్టాల్ని బేషరతుగా రద్దు చేయాలంటూనే 11 దఫాలుగా ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ రావడం వెనుక ఆంతర్య మేంటో అర్థం కావట్లేదు.ట్రాక్టర్ ర్యాలీకి అనుమతి తీసుకుని ఎర్రకోటపైకి రావడం చూస్తే వారి లక్ష్యం వ్యవసాయ చట్టాల రద్దు కాదన్నది స్పష్టమయ్యింది. వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను సంస్కరిం చేందుకు కేంద్ర ప్రభుత్వం మూడు కొత్త అగ్రిచట్టాలను తెచ్చింది. స్వామినాథన్ కమిషన్ నివేదికల ఆధారంగా వీటిని రూపొందించారు.

అయితే ఈ చట్టాలను తీసుకు వచ్చే ముందు ప్రభుత్వం సమగ్రంగా సంబంధిత వర్గాలతో చర్చలు జరిపి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదు. రైతుల ఆందోళనలను అడ్డం పెట్టుకుని రాజకీయ లబ్దిపొందాలని విపక్ష పార్టీలు గోతికాడ నక్కలా చూస్తున్నాయి. వాస్తవానికి చట్టాలను రూపొందించడం, విధానపరమైన నిర్ణయాలను తీసుకోవడం పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల పరిధిలోనిది. కోర్టులు వాటి రాజ్యాంగబద్ధత, చట్టబద్ధతపై మాత్రమే స్పందించగలవు. కానీ మూడు వ్యవసాయ చట్టాల అమలుపై స్టే విధిస్తూ, వాటి పరిశీలనకు సుప్రీంకోర్టు నలుగురు నిపుణులతో కమిటీ నియమించింది. ఇది ఒక రకంగా అసాధారణమైన నిర్ణయంగా చూడాలి. పలు దఫాలు కేంద్రం, రైతుల మధ్య జరిగిన చర్చలు ఏ

ఫలితం లేకుండా వాయిదా పడుతుండడంతో సుప్రీం ఈ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు ఈ చట్టాల రాజ్యాంగబద్ధత గురించి సుప్రీం కోర్టులో వాదనలు జరగనే లేదు. పార్లమెంట్‌లో సరిగా చర్చ జరగకుండా కొత్త వ్యవసాయ చట్టాలను ఆమోదించారన్నది విపక్షాల ఆరోపణగా ఉంది. ఇది కూడా సందర్భోచితమే. అయితే రైతుల ఉద్యమం కారణంగా నేరుగా వారితోనే చర్చించేందుకు కేంద్రం సిద్ధమైంది. పలు దఫాలుగా జరిగిన చర్చలు ఫెయిల్ కావడంతో అసాధారణ రీతిలో సుప్రీం కోర్టు కలుగజేసుకుంది. ఈ సందర్భంగా రైతులకు చర్చించేందుకు మంచి అవకాశం దొరికింది. సుప్రీం కోర్టు నలుగురు నిపుణులతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రభుత్వంతో, రైతులతో సమాలోచనలు జరిపి, ఈచట్టాలపై తమ అభిప్రాయా లను తెలిపే వరకు చట్టాల అమలును నిలిపివేస్తూ ఆదేశించింది. అయితే వీటిని పక్కన ప ఎట్టిన రైతులు ఢిల్లీలో తిష్టవేసి ప్రజలకు ఇబ్బందులు కలగచేస్తూ.. నెలలతరబడి మకాం వేయడంలో అనుమానాలు బలపడుతున్నాయి. వారు వ్యవసాయాన్ని, పొలాన్ని వదిలి ఎందుకు వచ్చారన్నది తెలియదు. దేశంలో ఎక్కడా కలగని నష్టం కేవలం పంజాబ్ రైతులకే కలగడం, వారికి పంజాబ్ కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుగా సకల హంగులు సమకూర్చడం అనుమానం కలిగిస్తోంది. గణతంత్ర దినోత్సవాన కొందరు రైతులు ట్రాక్టర్ ఎక్కి పోలీసులపై దూసుకుని వెళ్లడం కూడా అనుమానాలను బలపరుస్తోంది.

వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలన్న రైతులు నిజంగానే అంత చైతన్యం కలిగిన వారు అయితే ఇలా చేయరు. రైతులు ఇలా దాడులకు తెగించారు. అలాగే కత్తులు దూయరు. ఇదంతా ఎవరో వెనక ఉండి నడిపిస్తున్న ఉద్యమంగా చూడాల్సి వస్తోంది. ఈ అదృశ్య శక్తులు ఎవరన్నది గుర్తించ కఠినంగా చర్య తీసుకోవాలి. రైతులు తమ ఆందోళనలు విరమించి..ప్రభుత్వంతో లేదా..సుప్రీం కమిటీతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలి.

హరిదాస్ పూర్ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ హనుమంత రావు.

సంగారెడ్డి జనవరి 28 (నేటినిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లాలోని హరిదాస్ పూర్ గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు గారు సందర్శించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే పండగ చేయడం గొప్ప విషయమని ఆయన అభినందించారు. పాఠశాలకి రంగులు వేయించడంతో పాటు రూ.50 వేలు ఆడపిల్లల కోసం అందించిన దాతలు. 12 ఏళ్ల లోపు అమ్మాయిలందరికీ ఉచితంగా తన ఆసుపత్రిలో చికిత్స అందిస్తానని డాక్టర్ చక్రపాణి చెప్పారు.

భవిష్యత్ లో ప్రతి మండలంలో ఒక గ్రామంలో ఈ కార్యక్రమం జరిగేలా చూస్తామన్న దాతలు కృష్ణ కుమార్, జిల్లా జైల్ సూపరింటెండెంట్ శివ కుమార్ గౌడ్, డాక్టర్ శంకర్ బాబు, డాక్టర్ చక్రపాణి, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్‌త్వరలోనే ఇక్కడికి మంత్రి హరిష్ రావు వస్తారని కలెక్టర్ వెల్లడించిన . గ్రామాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దే లా నిధులు మంజూరు చేయిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఆగని పెట్రో ధరల మంట

–మరోమారు భారీగా పెంచిన సంస్థలు

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): పెట్రో ధరల మంట కొనసాగుతూనే ఉన్నది. చమురు కంపెనీలు వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ వాహనదారుల జేబులు ఖాళీచేస్తున్నాయి. మంగళవారం లీటర్ పెట్రోల్, డీజిల్‌పై 35 పైసల చొప్పున పెంచగా, తాజాగా మరో 27 పైసలు భారం మోపాయి. దీంతో పెట్రో ధరలు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా జైపూర్‌లో ఉండగా, తర్వాతి స్థానంలో ఆర్థికరాజధాని ముంబై ఉన్నది. తాజా పెంపుతో దేశరాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.86.30, డీజిల్ ధర రూ.76.48గా ఉండగా, జైపూర్‌లో పెట్రోల్ ధర రూ. 93.60, డీజిల్ రూ.85.67కి చేరాయి. ఇక దేశంలో మహానగరాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా ఉన్నాయి.. కోల్‌కతా– పెట్రోల్ రూ.87.45, డీజిల్ రూ.79.83,ముంబై– పెట్రోల్ రూ.92.86, డీజిల్ రూ.83.30 ,చెన్నై– పెట్రోల్ రూ.88.60, డీజిల్ రూ.81.47 , బెంగళూరు– పెట్రోల్ రూ.88.95, డీజిల్ రూ.80.84 ,హైదరాబాద్– పెట్రోల్ రూ.89.51 , డీజిల్ రూ.83.19 ,విజయవాడ– పెట్రోల్‌రూ.92.22, డీజిల్ రూ.83.30గా ఉన్నాయి.

కొత్త ఏడాది ఆరంభం నుంచి పెట్రో, డీజిల్ ధరలను చమురు కంపెనీలు క్రమం తప్పకుండా ధరలు పెంచుతూ వస్తున్నాయి. దీంతో జైపూర్‌లో చమురు ధరలు అత్యధికానికి చేరాయి. కాగా, చమురు ఉత్పత్తులపై ఒక్కో రాష్ట్రంలో ఒక్కోవిధమైన పన్నును ఆయా ప్రభుత్వాలు వసూలు చేస్తున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి.

పిఆర్సీ నివేదికపై టిఎన్జీవోల ఆగ్రహం

సిఎస్ సమక్షంలో నిరసన తెలిపిన నేతలు

సిఎం సమక్షంలోనే తేల్చుకుంటామని ప్రకటన

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): పీఆర్సీపై ముఖ్యమంత్రి వద్దే తేల్చుకుంటామని సీఎస్‌కు తెలిపినట్లు ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్ రాజేందర్ తెలిపారు. పీఆర్సీపై సీఎస్‌తో టీజీవో, టీఎన్జీవో సంఘాల సమావేశం ముగిసింది. అనంతరం రాజేందర్ మాట్లాడారు. '43 శాతానికి తగ్గకుండా ఫిట్‌మెంట్ ఇవ్వాలని సీఎస్‌ను కోరాం. పీఆర్సీపై రాజకీయ నిర్ణయం మాత్రమే జరగాలి. పీఆర్సీ నివేదికను చెత్త బుట్టలో వేస్తున్నాం. ఎవరో కాదు.. ముఖ్యమంత్రి మాత్రమే పీఆర్సీపై నిర్ణయం తీసుకోవాలి. 7.5శాతం పీఆర్సీపై ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. మంత్రులు, ముఖ్యమంత్రిని కలిసి ఆమోదయోగ్యమైన పీఆర్సీని సాధిస్తాం. ఆర్థిక మాంద్యం మెరుగు పడిన తర్వాత కూడా ఉద్యోగులను చిన్న చూపు చూడటం అన్యాయం. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగులకు అన్యాయం జరిగింది. వయోపరిమితి ఈనెల నుంచే అమలు చేయాలి. గ్రాట్యుటీని 20 లక్షలకు పెంచాలి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రభుత్వంతో ఒకే రకంగా వ్యవహరిస్తాం. సీఎం దగ్గర మాకు తలుపులు మూసుకుపోలేదు. తెగేదాక లాగం. లొక్కం పనిచేయనప్పుడు ఏమి చేయాలో నిర్ణయిస్తాం' అని రాజేందర్ వ్యాఖ్యానించారు. 'పీఆర్సీ సాధన కోసం త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తామని టీజీవో అధ్యక్షురాలు మమత తెలిపారు. నివేదికపై సీఎస్ ముందు మా ఆవేదనను తెలిపాం. పీఆర్సీ నివేదిక కాదు.. అది పిసినారి నివేదిక. ముఖ్యమంత్రి ఉద్యోగుల పక్షాన ఉంటారన్న నమ్మకం ఉంది. ఉద్యోగుల్లో అపోహలు వద్దు.. మంచి పీఆర్సీ సాధిస్తాం. పీఆర్సీ నివేదిక అశాస్త్రీయంగా తయారు చేశారు. నలుగుర్ని కాకుండా.. కుటుంబంలో ముగ్గుర్ని మాత్రమే తీసుకుని నివేదికను తయారు చేశారని మమత ఆరోపించారు.

వంటిమామిడి మార్కెట్ యార్డును ఆకస్మిక తనిఖీ

–రైతులతో మాట్లాడి ధరలపై ఆరా తీసిన సిఎం కెసిఆర్

సిద్దిపేట,జనవరి28(ఆర్ఎన్ఎ): జిల్లాలోని ములుగు మండలం వంటిమామిడి మార్కెట్‌యార్డును సీఎం కేసీఆర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌ను పరిశీలించిన సీఎం విక్రేతలు, కూరగాయలు సాగుచేస్తున్న రైతులతో మాట్లాడారు. కూరగాయల ధరలను అడిగి తెలుసు కున్నారు. మార్కెట్ ను పరిశీలించారు. యార్డ్‌లో ఉన్న నెంటూర్ రైతు కిచ్చుగారి స్వామితో మాట్లాడారు. మార్కెట్‌కు తాను తీసుకువచ్చిన ఆలుగడ్డకు ఎంత గిట్టుబాటు ధర కలుగుతుందో స్వామిని అడిగి సీఎం తెలుసుకున్నారు. అలాగే మార్కెట్లో ఉన్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కూరగాయల రైతుల నుంచి ఏజెంట్లు 4 శాతం కంటే ఎక్కువ కమిషన్ తీసుకోవద్దన్నారు. రైతులు కూరగాయలు నిల్వ చేసుకునేందుకు వీలుగా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. నిర్మాణానికి 50 ఎకరాల స్థలంను గుర్తించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

సుప్రీం కమిటీతో ఎందుకు చర్చించడం లేదు ?

రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన లేకనా కావాలనే ఈ విషయంలో వెనక్కి తగ్గడంలో ఆంతర్యం

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): రైతుల ఆందోళనలు గుర్తించిన సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుని వ్యవసాయరంగ నిపుణులతో కమిటీ వేసింది. వారితో చర్చించి ఓ నిర్ణయానికి రావాలని సూచించింది. కానీ ఎందుకనో రైతులు వారితో చర్చించడానికి ముందుకు రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సుప్రీం కమిటీలోని సభ్యులంతా ప్రభుత్వానికి అనుకూలమైన వాళ్లేనని, రైతుపక్షపాతి ఒక్కరూ లేరని ఉద్యమకారులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి కమిటీలోని నలుగురు సభ్యులలో ఒకరైన భారతీయ కిసాన్ యూనియన్ అధినేత, ఆలిండియా కిసాన్ కోఆర్డినేషన్ కమిటీ కోఆర్డినేటర్ భూపేంద్ర సింగ్ మాన్ 2019 ఎన్నికల్లో పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీకి బహిరంగంగా మద్దతు తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యుడైన ఆయన రైతు నేతల ఆరోపణలతో మనస్థాపం చెంది కమిటీ నుంచి తప్పుకొన్నారు. వ్యవసాయ చట్టాలను ఈ నలుగురు సభ్యులు సూతప్రాయంగా సమర్థించడాన్ని పలువురు ఎత్తి చూపుతున్నారు. వారు సూతప్రా యంగా చట్టాలను స్వాగతిస్తున్నా అమలు విషయంలో భిన్నాభిప్రాయాలు కలిగి ఉన్నారు. వారెవ్వరూ బీజేపీ మద్దతుదారులు కాదు. కానీ ప్రతి దశలోనూ రైతు నేతలు లేనిపోని అపోహలతో కేంద్రం ఉద్దేశాలను పట్టించుకోకపోవడం చూస్తుంటే ఉద్యమం లక్ష్యం ఏమిటన్నది అర్థం కావడం లేదు. మరోవైపు రైతులతో చర్చలు జరుపుతున్న కేంద్ర మంత్రుల బృందమే చట్టాల అమలును ఏడాదిన్న నుంచి రెండేండ్ల వరకు నిలిపి వేస్తామని ప్రకటించింది. అవసరమైతే సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేస్తామని కూడా తెలిపింది. ఇరువురితో ఒక కమిటీని ఏర్పాటు చేసే, చట్టాల పరిశీలనను అప్పజెబుతామని తెలిపింది. చట్టాల మంచిచెడులపై లోతుగాగా చర్చించేందుకు వీలును కల్పిస్తూ దొరికిన ఈ రెండు మార్గాలను రైతులు తృణీకరించారు. దీనిని బట్టి వారికి చట్టాలపై చర్చించడం ఇష్టం లేదన్నది బయటపడింది. ప్రజాస్వామ్యంలో ఎటువంటి సమస్యలనైనా పరస్పరం చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి. అలా కాకుండా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్నచందంగా చట్టాలను రద్దు చేయాలన్న ఏక నినాదంతో భీష్మించుకోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. ఇలా ఎవరు వ్యవహరించినా ఆమోదయోగ్యం కాదని ఉద్యమం నడిపిస్తున్న రైతు నాయకులు గుర్తించాలి. రైతుల్లో వ్యతిరేకతను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం బాధ్యతాయుతంగా చర్చలకు సిద్ధపడినా రైతులు చేతికి అందివచ్చిన అవకాశాన్ని కాలదన్ని ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారు. ట్రాక్టర్ ర్యాలీకి అనుమతి ఇవ్వడమే పెద్ద సాహసం. అలాంటి అవకాశాన్ని పక్కాని పట్టించి హింసాత్మకంగా ముందుకు సాగడం ఎంతవరకు సబబు. ఎర్రకోటపై జాతీయ జెండా కంటే ఎత్తులో వాళ్ల చేతిలోని జెండాలను కట్టడం లాంటి పరిణామాలు చూస్తే ఉద్యమకారులు లక్ష్యం వ్యవసాయ చట్టాల రద్దు కాదన్నది తేలిపోయింది. ఉద్యమం రైతు నాయకుల అదుపు తప్పుతున్నట్లు కనిపిస్తోంది. పోలీసులపై తిరగబడి దాడి చేయడం లాంటివి అసాంఘిక శక్తులు ఉద్యమంలో చేరాయనిపిస్తోంది. తమ అదుపులో లేనప్పుడు ఆ ఉద్యమానికి విరామం ఇవ్వడం అవసరం. అలాగే సుప్రీం కమిటీతో చర్చించి వాస్తవాలను వివరించడం కూడా వివేకంగా ఉంటుంది. లేని పక్షంలో ఇప్పటి వరకు ఎంతో సహనంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం కూడా బల ప్రయోగానికి దిగితే మరింత ప్రమాదం ఏర్పడగలదు. ఇష్టపికైనా రైతు నాయకులు సుప్రీం కమిటీతో చర్చించి, తమ సమస్యలను సాధించుకునేందుకు పట్టుబట్టవచ్చు. వాటిలో నిజాయితీ ఉంటే ప్రతి ఒక్కరూ సహకరిస్తారు.

ఏకగ్రీవ పంచాయితీలపై స్పష్టత రావాలి

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలపైనా అస్పష్టత వాటిని పూర్తి చేయక పోవడంపై వైకాపా అనుమానాలు

అమరావతి,జనవరి28(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు మార్గం సుగమం కావడంతో గతంలో ఏకగ్రీవం అయిన పంచాయితీల పరిస్థితి ఏమిటన్నది అర్థం కాకుండా ఉంది. వాటి విషయంలో నేటికీ స్పష్టత రావడం లేదు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఎన్నికల నిర్వహణకు సిద్ధమౌతున్నారు. కాగా గతంలో సగంలో ఆగిపోయిన జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను పూర్తి చేయకుండా పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడంలో కుట్ర ఉందని అధికార పక్షం వైసిపి ఆరోపిస్తోంది. ప్రతిపక్ష పార్టీ టిడిపికి లబ్ది చేకూర్చేందుకే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ తెచ్చారని వైసిపి ఆరోపించింది. అయితే గతంలో మధ్యలో నిలిచిపోయిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను తిరిగి ప్రారంభిస్తే ప్రతిపక్ష పార్టీలు నిమ్మగడ్డకు సహకరించే అవకాశం లేదు. ఆ పార్టీలు ఆ ఎన్నికల్లో జరిగిన ఏకగ్రీవాలన్నింటినీ రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. టిడిపి, బిజెపి, సిపిఐ తదితరులు అప్పుడు కొన్ని ఏకగ్రీవాలు వివాదస్పదం కావడంతో ప్రతిపక్ష పార్టీలు, అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లారు. ఈ కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే ప్రకటించిన ఏకగ్రీవాలను కొట్టివేసే అధికారం ఒక్క కోర్టుకు మాత్రమే ఉంది. ఏకగ్రీవాలు అయినప్పటికీ డిక్లేర్డ్ చేయని కొన్నింటిని మాత్రం అప్పట్లో నిమ్మగడ్డ రమేష్‌కుమార్ పెండింగ్‌లో పెట్టారు. వాటిని తిరిగి నిర్వహించే అధికారం నిమ్మగడ్డకు ఉంటుంది. కానీ ఈ ఎన్నికలను ముందు జరపడం కన్నా పంచాయతీ ఎన్నికలు ముందు జరిపితే అన్ని పార్టీలు సహకరిస్తాయని ఎస్ఇసి భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం టిడిపికే లబ్ది చేకూరుస్తుందని వైసిపి ఆరోపిస్తోంది. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు... పార్టీలతో సంబంధం లేకుండా రెండు గ్రూపులుగా విడిపోతారని, అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్న గ్రూపు సహజంగానే టిడిపి పంచన చేరుతుందని, దీంతో టిడిపికి అదనపు బలం చేకూరుతుం దని వైసిపి వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ఎన్నికల తర్వాత జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరిగితే అప్పటికే గ్రూపులుగా చిలీన ప్రజలు ఆ ఎన్నికల్లోనూ అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటేసే ప్రమాదముందని, ఇది ఒక రకంగా టిడిపికి లబ్ది చేకూర్చడమేనని భావిస్తోంది. అలా కాకుండా జెడిపిటిసి, ఎంపిటిసి ఎన్నికలే ముందుగా జరిగితే పార్టీల సింబల్స్ పైన జరుగుతాయని, తమ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాల కారణంగా ప్రజల్లో అత్యధిక భాగం తమ పార్టీకే ఓటు వేస్తారని వైసిపి అంటోంది. కానీ అదే పంచాయతీ ఎన్నికలు జరిగే రెండు వర్గాలుగా ప్రజలు చీలిపోవడం వల్ల కొంత ఓటుబ్యాంక్ దెబ్బతినే అవకాశముంటుందని భావిస్తోంది. కాగా పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్ అయిన నేపథ్యంలో టిడిపి దూకుడు పెంచింది. పార్టీ రహితంగా ఎన్నికలు జరగుతున్నప్పటికీ అన్ని పంచాయతీల్లోనూ టిడిపి అభ్యర్థులు నామినేషన్ వేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కిందిస్థాయి వరకు తీసుకెళ్లి పార్టీ కేడర్‌ను అన్ని పంచాయతీల్లో యాక్టివేట్ చేయాలని పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌లకు సందేశాలను పంపింది.

కాంగ్రెస్‌లో నేతలకు తప్పని ఎదురుచూపులు

పార్టీ అధ్యక్షుడి మార్పు తరవాతనే పదవుల పందేరం అప్పటి వరకు ఆగాల్సిందే అంటున్న నేతలు

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): తెలంగాణ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఆలస్యం కారణంగా కాంగ్రెస్‌లో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా ఉంది. ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకుండ ఆపోయిందిన నాయకుడు లేని పార్టీగా పరిస్థితి ఉంది. కాంగ్రెస్‌లో సాధారణంగానే బహునాయకత్వం ఉంటుంది. నాయకుడి మాటకు విలువనీయరు. ఎదురుదాడి చేస్తారు. నిర్ణయాలను పాటించరు. బహిరంగ విమర్శలకు దిగుతారు. ఈ దశలో పిసిసి చీఫ్ ఎన్నిక వాయిదా పడడంతో కాంగ్రెస్ పార్టీలో నిస్తేజం కనిపిస్తోంది.

ఇప్పటికే అనేకమంది ఎవరికి వారు అన్నట్లుగా ఉన్నారు. ఓ వైపు బిజెపి దూసుకుని పోతుంటే కాంగ్రెస్‌పై ప్రజల్లో ఆశలు మరింతగా సన్నగిల్లాయని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీలో నిర్ణయాలు అంత తేలికగా జరగవు. ఈ విషయం ఆ పార్టీ గురించి తెలిసిన వాళ్లందరికీ బాగా తెలుసు. కాంగ్రెస్ పార్టీలో ఒక నిర్ణయం తీసుకోవడానికి ఎన్నో సంప్రదింపులు, సుదీర్ఘ కసరత్తులు జరుగుతుంటాయి

. తెలంగాణ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడి ఎంపిక విషయంలోనూ కాంగ్రెస్ ఇదే రకమైన సంప్రదింపులు జరిపింది. అయితే నిర్ణయం తీసుకునే సమయంలో ఆ పార్టీ సీనియర్ నేత, నాగార్జునసాగర్ ఉప ఎన్నిక బరిలో దిగబోతున్న జానారెడ్డి అధిష్టానానికి సూచన చేయడంతో మొత్తం ప్రక్రియ ఆగిపోయింది. దీంతో నాగార్జున సాగర్ ఉప ఎన్నిక పూర్తయ్యేంతవరకు మళ్లీ టీపీసీసీ చీఫ్ ఎంపిక గురించి కాంగ్రెస్ నేతలెవరూ మాట్లాడుకోవాల్సిన అవసరం లేకుండాపోయింది.

దీంతో ఉప ఎన్నిక ఎప్పుడు జరుగుతుందో అన్న చర్చ ఇప్పుడు కాంగ్రెస్‌లో సాగుతోంది. టీపీసీసీ చీఫ్ లేదా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నించిన ఆ పార్టీ ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రేవంత్ రెడ్డికి తదితరులకు మింగుడు పడడం లేదు. మరో ఆరు నెలలు వేచి చూసినా పదవి దక్కుతుందా అన్న అనుమానాలు ఉన్నాయి. నాగార్జున సాగర్ ఉప ఎన్నిక పూర్తయిన తరువాతైనా.. రేవంత్ రెడ్డి లాంటి వారికి తెలంగాణ కాంగ్రెస్‌లో కోరుకున్న పదవి దక్కుతుందా అన్నది సస్పెన్స్‌గా మారింది. ఎందుకంటే టిడిపి నుంచి వచ్చాడన్న ముద్రతో ఆయనకు కొందరు వ్యతిరేకంగా కూటమి కడుతున్నారు. మధ్యే మార్గంగా జీవన్ రెడ్డికి పదవి కట్టబెట్టాలన్న వాదన కూడా వచ్చింది. ఇదే సందర్భంలో మైఆన్టీలను దగ్గరికి చేర్చుకునే క్రమంలో మాజీమంత్రి షబ్బీర్ అలీని పిసిసి చీఫ్ చేస్తే ఏ గొడవా ఉండదని కొందరు భావించారు. ఇకపోతే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం జూన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. జూన్‌లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతాయని ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో అప్పటి వరకు తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షుడిని కానీ లేక ఇతర కీలక పదవులకు నేతలను కానీ ఎంపిక చేయబోరని దాదాపుగా స్పష్టమైంది. తెలంగాణలో త్వరలోనే నాగార్జునసాగర్‌కు ఉప ఎన్నికలు జరగనున్నాయి.

ఈ ఎన్నికలు పూర్తయిన వెంటనే తెలంగాణ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేసే విషయాన్ని కాంగ్రెస్ అధినాయకత్వం సీరియస్‌గా తీసుకుంటుందని కచ్చితంగా ఎవరూ చెప్పలేకపోతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగి.. కొత్త అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్న తరువాతే మళ్లీ ఈ అంశంపై దృష్టి పెట్టొచ్చని కొందరు కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. అంతేకాదు అప్పటి పరిస్థితిని బట్టి మళ్లీ టీపీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం మళ్లీ సంప్రదింపులు, కసరత్తు మొదలుపెట్టే అవకాశం లేకపోలేదనే వాదన కూడా కాంగ్రెస్‌లో వినిపిస్తోంది. మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పదవి ఆశిస్తున్న వారికి మరికొన్ని నెలల పాటు వేచి చూడక తప్పదు. అప్పటి వరకు సమీకరణాలు కూడా మారగలవు. రాహుల్ పార్టీ అధ్యక్షుడు అయితే ఆ మేరకే నిర్ణయాలు ఉంటాయని ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.

ఉద్యోగులను మోసం చేసేలా పిఆర్సీ: రేవంత్

హైదరాబాద్,జనవరి28(ఆర్

రైతుల ముసుగులో ఖలిస్తాన్ ముష్కరులు !

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ):దేశంలో గణతంత్ర దినోత్సవాన ఎర్రకోటపై ఖలిస్తాన్ జెండాలు ఎగరవేయడం ద్వారా రైతుల ఉద్యమంలో ఖలిస్థాన్ తీవ్రవాదులు చేరారన్న వాదనకు బలం చేకూరింది. అలాగే ఈ ఉద్యమానికి ఖలిస్తాన్ ఉగ్రవాదుల నుంచి భారీగా నిధులు అందాయని గుర్తించారు. వారు అందచేసిన నిధులతోనే రైతు ఉద్యమం నెలలుగా నిరాఘాటంగా సాగుతోంది. నిజానికి అసలుసిసలు రైతులు పొలాలు వదిలి నెలలతరబడి రోడ్లపై బైఠాయి స్తారని అనుకోరాదు. రైతులు పొలం వదలి వారంపదిరోజులకు మించి బయటకు రాలేడు. అలాంటిది రెండు నెలలుగా వీరంతా దేశరాజధానిలోనే బైఠాయించారంటే ఆలోచించాల్సిన విషయం. రైతు ఉద్యమ సమయం లో ఇంటిలిజెన్స్ నివేదికలను ప్రభుత్వం ప్రస్తావిస్తే దానిని విపక్షాలతో పాటు రైతు సంఘాల నేతలు కూడా కొట్టి పారేశారు. తమ ఉద్యమాన్ని బలహీన పరిచేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలుగా అభివర్ణించారు. కానీ ప్రభుత్వ అనుమానమే నిజమయ్యింది. గణతంత్ర దినోత్సవాన్ని రణతంత్రంగా మార్చడంలో విదేశీ శక్తులు విజయవంతం అయ్యాయి. ఇకపోతే గణతంత్ర దినోత్సవం రోజున ఎర్రకోట ముట్టడి, ఆ కోటపై ఖలిస్థాన్ జెండాను ఎగురవేశారన్న మీడియా కథనాలకు బలం చేకూర్చేలా నిషేధిత ఖలిస్థానీ సంస్థ సిఖ్స్ ఫర్ జస్టిస్(ఎస్ఎ ఫ్‌జే) నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఎర్రకోటపై ఖలిస్థాన్ జెండాను ఎగురవేసింది తామేనని 7 నిమిషాల నిడివి గల ఓ వీడియోలో ఎస్ఎఫ్‌జే అంగీకరించినట్లు సమాచారం. బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యే ఫిబ్రవరి 1న పార్లమెంటుపై ఖలిస్థాన్ జెండా ఎగురవేసిన వారికి 3.5 లక్షల డాలర్లు అంటే సుమారు రూ.2.55 కోట్లు ఇస్తామని ప్రకటించినట్లు చెబుతున్నారు. ఎర్రకోటపై జెండా ఎగురవేసిన వారికి 2.5 లక్షల డాలర్లు (రూ1.82 కోట్లు) ఇస్తామని చెప్పినట్లు తెలిసింది. ఇక మరో విషయమేమంటే పంజాబ్ సిఎం అమరీందర్ సింగ్ ముందు నుంచి దీనికి మద్దతు పలుకుతున్నారు. పంజాబ్ నుంచి బయలుదేరి ఆందోళనకారులకు ఆయన అన్నిరకాలుగా సాయం చేస్తూ వచ్చారు. వారి ఆందోళనలను కాంగ్రెస్ ముందునుంచీ కొమ్ముకాసింది. ఇదే సందర్భంలో తాజాగా ఎర్రకోట సంఘటన దేశానికి అవమాన కరం.... నన్ను తల దించుకునేలా చేసింది...ఇలా జరిగి ఉండాల్సింది కాదంటూ మళ్లీ అమరీందర్ సింగ్ సంగనాచి కబుర్లకు దిగారు. రైతుల ఆందోళనను ఇది బలహీనపరచిందని వాపోయారు. బాధ్యులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ అన్నారు. ఉద్రిక్తతకు సంబంధించి తెర వెనుక ఉన్న శక్తులు, రాజకీయ పార్టీలతోపాటు విదేశీయుల ప్రమేయంపైనా దర్యాప్తు చేయాలని చెప్పడం ఆయన ద్వంద్వనీతికి నిదర్శనంగా చూడాలి. ఇకపోతే దేశంలో అతిపెద్ద సమస్య వచ్చినప్పుడు దానిని పరిష్కరిం చే విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పూర్తిగా విఫలమయ్యింది. ఆందోళనతో చలిమంటలు కాచుకునే ప్రయత్నం చేసిందే తప్ప..పరిష్కారానికి చొరవ చూపలేదు. అంటే కాంగ్రెస్‌లో పరిష్కారం చూపేంతగా నాయకుడు లేదు. అసలే నాయకత్వ సమస్యతో సతమతమవుతున్న కాంగ్రెస్ రైతుల ఆందోళనతో లబ్ది పొందాలనుకున్నది. కానీ అదీ జరగలేదు. దేశ సార్వభౌమత్వానికి, రాజ్యాంగ విలువలకు సంకేతంగా జరిగే గణతంత్ర దినం రోజే దేశ రాజధానిలో రైతులు సమాంతరంగా ట్రాక్టర్లతో పరేడ్ నిర్వహించడం,అడుగడు గునా నిర్మించిన భద్రతా వలయాల్ని కూడా ఛేదించుకుని, లారీలను, బాష్పవాయు గోళాలు ప్రయోగాలను కూడా ఎదుర్కొంటూ ముందుకు రావడం అనేది సాధారణ విషయం కాదు. రైతుల్లో సంఘవ్యతిరేక శక్తులు ప్రవేశించాయని, త్రివర్ణ పతాకానికి పోటీగా మరేవో జెండాలను ఎగురవేశారని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి అక్కర్లేదు. చాలామంది రైతు జెండా ఎగిరిందని ఊగిపోతూ వార్తలు రాసారు. నిజానిజాలు తెలియని వారు తమ పత్రికల్లో ఇలా వార్తలు రాయడం దేశప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప మరోటి కాదు.

రైతుల ఆందోళనలో సంఘవ్యతిరేక శక్తులు ఎందుకు ప్రవేశించారన్న విషయం చర్చించవలసి ఉన్నది. ఉద్యమం అరాచక రూపం నిజంగా తీసుకుంటున్నట్లయితే అది ఈ దేశంలో రాజకీయ శక్తుల వైఫల్యమే అని అర్థం చేసుకోవల్సి ఉంటుంది. గత రెండు నెలలుగా రైతులు సాగిస్తున్న ఉద్యమానికి కాంగ్రెస్, వామపక్షాల నుంచి అకాలీదళ్, ఆమ్ ఆద్మీ పార్టీ వరకు రాజకీయ మద్దతు ప్రకటించినప్పటికీ ప్రత్యక్షంగా ఈ రాజకీయ పార్టీలు ఈ ఉద్యమానికి సారథ్యం వహించలేదు. సరికదా సమస్యలను సానుకూలంగా చర్చించిన దాఖలాలు లేవు. ఎందుకంటే వారికి కూడా సమస్యపై అవగాహన లేదనే చెప్పాలి. నిజానికి ఏ రాజకీయ పార్టీకి రైతులకు సారథ్యం వహించగలిగిన సామర్థ్యం కానీ విశ్వసనీయత కానీ లేవు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ఈ ఉద్యమానికి నాయకత్వం వహించే నైతిక స్థైర్యం కానీ, కనీసం దాన్ని ఉపయోగించు కోగలిగిన రాజకీయ శక్తియుక్తులు కానీ లేవు. గత ఆరున్నరేళ్లుగా కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ స్వయంకృతాపరాధాల వల్ల కుచించుకుపోతోంది. సరైన నాయకుడు లేకుండా ప్రజల్లో ఆదరణ కోల్పోయింది. కాంగ్రెస్ ముక్త భారత్ అన్న మోడీ నినాదాన్ని దానికదే అమలు చేసుకుంటోంది. రాహుల్‌కు విషయ పరిజ్ఞానం లేదని ప్రజలు కూడా గ్రహించారు. ఆయనలో నాయకత్వ లక్షణాలు లేవని సొంత పార్టీకి చెందిన దివంగత షీలాదీక్షిత్ అనేకమార్లు కుండబద్దలు కొట్టారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు రాజకీయ నాయకత్వం లేకుండా బలమైన బారికేడ్లను సైతం కుప్పకూల్చడం, పోలీసు వాహనాలపై దాడులు చేయడం, రాళ్లు రువ్వడం, లాఠీలు ప్రయోగించడం, కత్తుల్ని తిప్పడం, స్వంత జెండాలను ఎగురవేయడంతో బీభత్సం సృష్టించగలిగారంటే ఎంతగా తెగించారో అర్థం చేసుకోవచ్చు. దానికి ఏదో ఒక కారణం లేకుండా అలా చేయరు. ఇదంతా అదృశ్యశక్తుల ప్రమేయంతో జరిగిందన్న విషయం తేలిపోయింది. అందుకే దాదాపు రెండు నెలలుగా వారు శాంతియుతంగా అంటూ సాగించిన ఆందోళన అంతా బూటకమని తేలింది. ఇలాంటి ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేయాలి. విదేశీ శక్తులకు ఊతమిచ్చిన రైతు సంఘాలను దేశద్రోహులుగానే గుర్తించాలి. వారికి తగిన శిక్ష వేయాలి. భారతగణతంత్ర దినోత్సవాన్ని అపహాస్యం చేసిన శక్తులను ఏరిపారేయాలి. ఈ దేశంలో వారికి స్థానం లేకుండా చేయాలి.

రాజకీయంగా కుదేలవుతున్న కాంగ్రెస్

బలమైన నాయకత్వ లోపంతో ముందుకు పడని అడుగు

రాహుల్ నాయకత్వంపై పార్టీలోనే అనుమానాలు

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న రాజకీయాలతో కాంగ్రెస్ కుదేలవుతోంది. సరైన నాయకుడిని ఎంచుకుని పోటీగా నిలబడలేకపోతోంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు ఎదురొడ్డి ఏ పార్టీ కూడా నిలదొక్కుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడు కాంగ్రెస్ అదే పరిస్థితిలో ఉంది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాన్ని చేపట్టిన నరేంద్రమోదీ ఆలోచనా విధానం, అందుకు అనుగుణంగా చేపట్టిన చర్యల మూలంగానే ఇవాళ దేశంలో ప్రతిపక్షం అంటూ లేని పరిస్థితి ఏర్పడింది. దీని నుంచి బయటపడి పార్టీని మళ్లీ ప్రజల్లోకి తీసుకుని వెళ్లే బలమైన నాయకుడు కాంగ్రెస్‌కు లేకుండా పోయాడు. అలాగే ఇటీవల తమిళనాడు పర్యటనలెట రాహుల్ వ్యాఖ్యలు, ప్రసంగాలు అభాసుపాలయ్యాయి. ఆయనకు విషయ పరిజ్ఞానం లేదని రూఢి అయ్యింది. ఈ కారణంగా కాంగ్రెస్ రాజకీయాల్లో పూర్తిగా కూరుకుపోయే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ కొంత విజయం సాధించినా, నిలదొక్కుకున్నా, ఏ నేత అయినా బలపడినా మోడీ చాతుర్యంముందు నిలబడలేకపోతున్నారు. కర్నాటక, మధ్యప్రదేశ్‌తం కాగలిగిన స్థితి ఉన్నప్పటికీ, ఇంటా బయటా రాజకీయ పరిస్థితులు అనుకూలంగా లేవు. నరేంద్రమోదీని ఢీకొనగలిగిన ఛరిష్మా ఉన్న లీడర్ విపక్షనేతల్లో లేరు. వారి దౌర్బల్యాలు, బలహీనతలే మోదీకి బలంగా మారాయి. ఇటీవలి కాలంలో దేశంలో ఎన్నో హింసాత్మక ఉద్యమాలు జరిగినప్పటికీ వాటికి రాజకీయ నాయకత్వం లేనందువల్ల అణిచివేతకు గురికావడం తప్ప జరిగిందేమీ లేకపోయింది. ప్రత్యేక తెలంగాణకోసం జరిగిన ఆందోళనలో మిలియన్ మార్చ్ వంటి ఘటనలు, ఆత్మాహుతులు జరిగాయి కాని ప్రధానంగా అది కేసిఆర్ నాయకత్వంలో రాజకీయ ఉద్యమం అయినందువల్లే విజయవంతం కాగలిగింది. అయితే అంతటి ఉద్దండులు వ్యూహరచన చేశారు. ఇవాళ ఛరిష్మాను ఇప్పుడాయన నిలబెట్టుకోలేదు. దేశంలో రెండు నెలలుగా రైతుల ఆందోళన జరుగుతున్నప్పటికీ రైతుల దృష్టిని కాంగ్రెస్ నేతలు కానీ, కాంగ్రెస్ నేతల దృష్టిని రైతులు కానీ బలంగా ఆకర్షించలేకపోయారు. ఇందుకు ప్రధాన కారణం కాంగ్రెస్‌లో రాజకీయ నాయకత్వ లోపమే అని గర్తించాలి. బలమైన రాజకీయ నాయకత్వం కలిగిన పార్టీ మాత్రమే బలమైన విపక్షంగా నిలబడగలుగుతుంది. కాంగ్రెస్ తన నాయకత్వాన్ని తానే నిర్ణయించుకోలేని పరిస్థితిలో ఉన్నది. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూడడం భరించలేక రాహుల్ గాంధీ పార్టీ పగ్గాలు వదిలిపెట్టి అస్త్ర సన్యాసం చేశారు. ఒక సందర్భంలో మరో నేతకు పార్టీ పగ్గాలు ఇస్తారని ప్రచారం జరిగినప్పటికీ గాంధీ కుటుంబం మరొక నేతకు పగ్గాలు అప్పజెప్పేందుకు ముందుకు రావడం లేదు. ఇంకెవరైనా పగ్గాలు చేపడితే తాము ప్రాధాన్యత కోల్పోతామని, తన కుమారుడు ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశాలు కోల్పోతారని సోనియాగాంధీ భయపడుతున్నట్లు ఆమె చర్యలను బట్టి అర్థమవుతోంది. అధికారాన్ని మరొకరికి అప్పగించడానికి వెనుకాడే నాయకత్వం ఉండడమే కాదు, అవసరమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కూడా ఆ నాయకత్వానికి లేకపోవడం వల్ల మోదీ వంటి నేతలకు ఎదురు లేకుండా పోయింది. దాదాపు 23 మంది పార్టీ నేతలు పార్టీలో సంస్థాగత ఎన్నికలు నిర్వహించి, బలమైన, సమర్థమైన, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని ఏర్పర్చుకోవాలని పార్టీ అధిష్టానానికి సూచించారు. చివరకు ఇటీవల జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో సంస్థాగత ఎన్నికలు జరిపేందుకు సత్వరమే షెడ్యూలు నిర్వహిస్తారని చాలా మంది భావించారు. తీరా వర్కింగ్ కమిటీ సమావేశం జరిగిన తర్వాత సంస్థాగత ఎన్నికలను జూన్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలను మరో ఆరునెలలు వాయిదా వేయాలనుకున్నారు. మరో మూడు నెలల్లో పశ్చిమబెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల ఎన్నికలు ఉన్నాయి. ఇప్పటికే గత ఏడాది జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరపరాజయం చెందింది, ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఘోరపరాజయం ఎదుర్కొంటే దాని ప్రభావం కొత్తగా ఎన్నికయిన పార్టీ అధ్యక్షుడిపై పడుతుందనే ఉద్దేశంతోనే సంస్థాగత ఎన్నికలను వాయిదా వేశారని ప్రచారం సాగుతోంది. నాయకుడిగా రాహుల్ సర్వశక్తులనూ కూడగట్టుకుని, కార్యకర్తల్లోనూ, నేతల్లోనూ ఆత్మస్థైర్యం నింపి, వేగంగా నిర్ణయాలు తీసుకుని పార్టీని నడిపించే శక్తి లేదని నిరూపితం అయ్యింది.

ఉద్యోగులది పిఆర్సీ కోసం ఆరాటం

ఉద్యోగాల కోసం నిరుద్యోగుల పోరాటం

అమలుకు నోచుకోని నిరుద్యోగ భృతి హామీ

ఉద్యోగావకాశాలు దక్కక నిరుత్సాహం

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): ఓ వైపు ఉద్యోగులు పిఆర్‌సి కోసం పోరాడుతున్నారు. మరోవైపు ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. తెలంగాణ ఏర్పడి ఆరేళ్లయినా ఈ ఇద్దరి బాధలు తీరలేదు. అసలు ఉద్యోగం లేక యువత నానాయాతన పడుతోంది. కరోనాతో ఉన్న ఉద్యోగాలు పోగా కొత్తగా ఉద్యోగాలు రావడం లేదు. దీనికితోడు ఉపాధి కూడా కరువయ్యింది. టీచర్, లెక్చరర్ తదితర పోస్టుల భర్తీ సాగడం లేదు. యూనివర్సిటీల్లో పోస్టుల భర్తీ చేయడం లేదు. నిరుద్యోగం పెరిగిపోతున్న దశలో కనీసం భృతి కోసం నిరుద్యోగ యువత ఎదురు చూస్తోంది. దీనిపై సిఎం కెసిఆర్ ప్రకటన చేసినా ఎలాంటి కార్యాచరాణ ముందుకు రాలేదు. ఉద్యోగ నోటిఫికేషన్లు రాకపోవడంతో యువతలో నిరుత్సాహం కనిపిస్తోంది. ఓ వైపు ఎటువంటి ఉద్యోగాల నోటిఫికేషన్ లేకపోవడం, మరోవైపు నిరుద్యోగ భృతి అందక పోవడంతో పూట గడవడం కష్టంగా మారుతుందని నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా నేటికీ నిరుద్యోగ భతిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చింది. ఈ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో సైతం పెట్టింది. తీరా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకం అమలు కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం అర్హులైన నిరుద్యోగులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి, గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన, వయస్సు 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలలోపు ఉన్న నిరుద్యోగ యువతకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకానికి కావలసిన అర్హతలు సైతం పేర్కొంది. అర్హులైన ఒక్కో నిరుద్యోగికి నెలకు రూ.3016 అందజేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం బడ్జెట్‌లో సైతం నిధులను కేటాయించింది. కానీ ఇప్పటికీ అమల్లోకి రాకపోవడంతో నిరుద్యోగులు ఆందోలన చెందుతున్నారు. సొంతంగా ఏదైనా వ్యాపారం పెడదామని అనుకున్నా రుణాలు సైతం అందక ఇబ్బందులు పడుతున్నారు. కరోనా అనంతర పరిస్థితుల కారణంగా నిరుద్యోగుల పరిస్థితి రోజురోజుకు అధ్వాసంగా మారింది. ఓ వైపు నిరుద్యోగులకు సంబంధించి ఎలాంటి ఉద్యోగ ప్రకటనలు వెలువడకపోవడం, నిరుద్యోగ భృతి అందని ద్రాక్షగా మారడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూట గడవడం కష్టంగా మారిన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోగా ఇందులో కేవలం గ్రామానికి ఇద్దరు, ముగ్గురికి మాత్రమే ఇస్తున్నారు. బడ్జెట్ లేదనే కారణంతో అందరికీ రుణాలు అందడం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేక స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకుంటే చివరికి ఆ రుణాలు కూడా అందకపోవడంతో యువత పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతీయువకులకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకోవాలని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి యువతకు భరోసా కల్పించాలని అన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన మోడీ

కరోనా సమయంలోనూ పెరిగిన కార్పోరేటర్ల సంపద

ట్వీట్ ద్వారా విమర్శలు గుప్పించిన రాహుల్

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విమర్శించారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒక దాన్ని ఎలా నాశనం చేయాలనే విషయంలో మోడీ పాలన ఒక పాఠం అని ట్వీట్ చేశారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ, ఉపాధి సమస్యలపైనా విమర్శలు గుప్పించారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో భారత బిలియనీర్ల సంపదపై పెరుగుదలపై ఇచ్చిన ఆక్స్‌ఫామ్ నివేదికను పోస్ట్ చేశారు. ఏప్రిల్ – మేలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రాహుల్ కేరళలో పర్యటించారు. అలాగే తమిళనాడులోనూ పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు, నేత కార్మికులు, సాధారణ పౌరులతో ముట్టించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్‌టీ, పెద్ద నోట్ల రద్దు నిర్ణయాలు దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)ను నాశనం చేశారని ఆరోపించారు. ఇదిలా ఉండగా.. లాక్‌డౌన్ సమయంలో భారత బిలియనీర్ల 35శాతం పెరిగి, మూడు ట్రిలియన్ డాలర్లకు చేరిందని, యూఎస్, చైనా, జర్మనీ, రష్యా, ఫ్రాన్స్ భారతదేశానికే ఈ స్థానం దక్కిందని ఆక్స్‌ఫామ్ నివేదిక పేర్కొంది. ఇందులో మార్చిలో లాక్‌డౌన్ అమలులోకి వచ్చినప్పటి నుంచి టాప్ 100 బిలియనీర్లకు వచ్చిన ఆదాయం.. 138 మిలియన్ల పేద భారతీయులకు ప్రతి ఒక్కరికీ 94,045 డాలర్లు ఇవ్వొచ్చని పేర్కొంది. దేశంలో, ఆసియాలో అత్యంత ధనవంతుడిగా ఎదిగిన ముఖేశ్ అంబానీ, మహమ్మారి సమయంలో గంటకు రూ.90 కోట్లు సంపాదించారని, ఇదే సమయంలో దేశంలో శాతం మంది ప్రజలు నెలకు రూ.3వేలలో సంపాదించగలిగారని తెలిపింది. ఆయన సంపాదన పెరుగుదల ఒక్కటే 40 కోట్ల మంది అనధికారిక కార్మికులను కనీసం ఐదు నెలలు పేదరికం నుంచి దూరంగా ఉంచవచ్చని నివేదిక పేర్కొంది.

రాబోయే ఎన్నికల్లో యూడిఎఫ్‌దే గెలుపు: రాహుల్

తిరువనంతపురం,జనవరి28(ఆర్ఎన్ఎ): కేరళలో రాబోయే ఎన్నికల్లో యూడీఎఫ్ గెలుస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. కేరళలో పర్యటనలో భాగంగా కాల్‌పెట్టలోని చంద్రగిరి ఆడిటోరియంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొత్తగా తెచ్చిన సాగు చట్టాలు చాలా వరకు రైతులు అర్థం కాలేదన్నారు. ఆ మూడు బిల్లుల్లో ఏముందో ఎవరికీ తెలియదన్నారు. ఒకవేళ రైతులకు ఆ విషయం తెలిసి ఉంటే, దేశం మొత్తం ఆ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసేదని రాహుల్ అన్నారు. అప్పుడు దేశం అగ్గిగుండంగా మారేదని ఆరోపించారు. అంతకుముందు కాంగ్రెస్ నేత తన ట్విట్టర్‌లో మోదీ సర్కార్‌పై విమర్శలు చేశారు. ప్రపంచంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక దేశాల్లో ఒకటైన భారత్.. మోదీ సర్కార్ విధానాల వల్ల దారుణంగా పతనం అవుతున్నట్లు ఆ ట్వీట్‌లో ఆరోపించారు.

తరగతులకు తప్పనిసరి హాజారు కానవసరం లేదు

–తల్లిదండ్రుల ఆమోదంతోనే పిల్లలకు అనుమతి: సబిత

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): విద్యార్థులు విధిగా ప్రత్యక్ష తరగతులకు హాజరుకావాలన్న నిబంధనమీ లేదని, తల్లిదండ్రుల సమ్మతి ఉంటేనే తరగతులకు అనుమతిస్తామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి విద్యాసంస్థలు పునః ప్రారంభంకానున్న నేపథ్యంలో పాఠశాలలకు పిల్లలను పంపేందుకు ఇప్పటికే 60శాతం విద్యార్థుల తల్లిదండ్రులు సమ్మతించారని మంత్రి తెలిపారు. సుదీర్ఘ సమయం తరువాత విద్యాసంస్థలు తెరుచుకోనున్న నేపథ్యంలో బుధవారం నగరంలోని ఎంసీహెచ్‌ఆర్‌డీలో జిల్లావిద్యాశాఖ అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులతో వేర్వేరుగా ఆమె సమావేశమయ్యారు. విద్యాసంస్థల్లో కొవిడ్ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో పిల్లలను పాఠశాలలకు పంపాలన్న భావన కల్పించాలని అధికారులకు సూచించారు. విద్యాసంస్థల నిర్వహణకు కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం, ఇతర సామగ్రి తాజావి వినియోగించాలన్నారు. విద్యార్థులకు థర్మల్ స్క్రీనింగ్ చేయాలని, తరగతి గదులను నిత్యం శానిటైజ్ చేయాలని చెప్పారు. సిలబస్ పూర్తిచేయడంపై దృష్టిసారించాలని మంత్రి ఆదేశించారు.

కొత్త సచివాలయంలో ప్రార్థనామందిరాల నిర్మాణం

–వెల్లడించిన మంత్రుల బృందం

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప లౌకికవాది, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తారని మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కొత్త సచివాలయంలో ప్రార్థనా మందిరాలను నిర్మించే విషయమై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన సెక్రటేరియట్‌లో బుధవారం సమావేశం జరిగింది. హోం మంత్రి, పశు సంవర్ధక శాఖల మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లతో కలిసి కొప్పుల ముస్లిం మత ప్రతినిధులు, క్రిస్టియన్, హిందూ మతాల ప్రతినిధులు, సెక్రటేరియట్ ఉద్యోగులతో చర్చించారు. కొత్తగా కడుతున్న సచివాలయంలో గుడి, మసీదు, చర్చిల నిర్మాణ ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని మంత్రులు వెల్లడించారు. సచివాలయంతో పాటు ప్రార్థనా మందిరాలు కూడా సకాలంలో పూర్తవుతాయని మంత్రులు స్పష్టం చేశారు. ఇందులో ఎటువంటి అనుమానాలకు ఆస్కారం లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీనిచ్చారు. సీఎం కేసీఆర్ నిబద్ధత, అంకితభావం పట్ల తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ప్రార్థనా మందిరాలను సకాలంలో నిర్మిస్తారన్న నమ్మకంతో ఉన్నామని మూడు మతాల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్రాల సిఎస్‌లతో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్

–వివిధ ప్రాజెక్టులపై ఆరా

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రగతి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వివిధ రైల్వే ప్రాజెక్టులు , హైవే ప్రాజెక్టులు, పారిశ్రామిక కారిడార్లతో పాటు ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజనలో సాధించిన పురోగతిని సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ హెచ్–161 లోని సంగారెడ్డి –అకోలా –నాందేడ్ సెక్షన్ లో నాలుగు లేనింగ్ విషయంలో సాధించిన పురోగతిని కేంద్ర ప్రభుత్వం అభినందించింది. భూసేకరణ, పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన పురోగతి సాధించిందని కేంద్ర రవాణా కార్యదర్శి ఎ.గిరిధర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, రవాణా, రహదారులు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి రిజ్వీ , ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ సంచాలకులు డా.ప్రీతి మీనా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం ప్రశంసలు కురిపించింది.

కర్నాటక మాజీ మంత్రి మనగూళి మృతి

బెంగళూరు,జనవరి28(ఆర్ఎన్ఎ): జనతాదళ్ సెక్యులర్(జేడీఎస్) సీనియర్ ఎమ్మెల్యే, కర్ణాటక మాజీ మంత్రి ఎంసీ మనగూళి(84) కన్నుమూశారు. ఇటీవల శ్వాసకోశ సంబంధిత సమస్యతో.. బెంగళూరులోని అపోలో ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు. విజయపుర జిల్లాలోని సిందగి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేస్తున్న ఆయన పూర్తిపేరు మల్లప్ప చెన్నవీరప్ప మనగూళి. 1936 సెప్టెంబర్ 29న బసవానా బాగేవడి తాలుకా ప్రాంతంలో జన్మించారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.

మోడ్రన్ మార్కెట్ కోసం స్థలం ఇవ్వండి

–మంత్రి తలసానికి ఎమెల్యే దాసరి వినతి

పెద్దపల్లి,జనవరి28(ఆర్ఎన్ఎ): పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మోడ్రన్ మార్కెట్ కోసం వెటర్నరీ దవాఖాన స్థలం కేటాయించాలని.. పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కోరారు. ఇక్కడ ఖాళీగా ఉన్న స్థలాన్ని మార్కె

మాజీ సర్పంచ్ మైసయ్య ను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ మండలం ఎదురుగట్ల గ్రామ మాజీ సర్పంచ్ గుడ్ల మైసయ్య తండ్రి గుడ్ల నర్సయ్య అనారోగ్యంతో మరణించారు గురువారం రోజున టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సర్పంచ్ ను కలిసి పరామర్శించారు.

మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు వీరితోపాటు స్థానిక సర్పంచ్ కరుణాకర్, మాజీ ఎంపీటీసీ గోస్కుల రవి, మాజీ సర్పంచ్ మల్లేశం, పొన్నం స్వామి గౌడ్, పొన్నం లచ్చయ్య, బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన దాతలు

నాకలం అక్షర సత్యం పోస్ట్తో కదలికలు

రాజన్న సిరిసిల్లా, జనవరి 28 (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కొండ రాజశేఖర్ గౌడ్ నెల రోజుల క్రితం తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలు కావడంతో తలకు ఆపరేషన్ జరగడం తో కోమాలోకి వెళ్ళాడు, ఆపరేషన్ కోసంఇప్పటికి పది లక్షలు ఖర్చు అయినప్పటికీ ఇంకా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించడంతో నిరుపేద కుటుంబం కావడంతో చేతిలో చిల్లిగవ్వ లేక పోవడంతో రాజశేఖర్ కుటుంబ సభ్యులు, స్నేహితులు నా కలం అక్షర సత్యం అనే స్వచ్ఛంద సంస్థను సంప్రదించిగా ఈ సంస్థ వారు రాజశేఖర్ దీనగాథ ను ఫేస్బుక్ ద్వారా ప్రచారం చేయడంతో రాజశేఖర్ వైద్యానికి దాతలు ముందుకు వచ్చారు,గురువారం సర్వాయి మిత్ర ఫౌండేషన్ సింగపూర్ వారు రూపాయలు 13,500 రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ బొల్లి కుమార్ రూపాయలు రూపాయలు 5000 వేలు నా కలం అక్షర సత్యం సభ్యులకు అకౌంటులో పంపగా ఇట్టి డబ్బులను గురువారం నా కలం అక్షరసత్యం సభ్యులు గడ్డం శేఖర్,లింగంపల్లి గంగాధర్ లు రాజశేఖర్ భార్య మాధవికి స్థానిక గౌడ సంఘం సభ్యులతో కలిసి అందజేశారు, ఈ ఫేస్ బుక్ ద్వారా ఇప్పటికే చాలా మంది ఎన్నారైలు, మానవతా హృదయం ఉన్న వారు విరాళాలు అందజేస్తున్నారు, నిరుపేద రాజశేఖర్ గౌడ్ కు ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా కృషి చేస్తున్న నా కలం అక్షర సత్యం సభ్యులను మండల ప్రజలు అభినందించారు, ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గడ్డం గంగాధర్,పర్శరాములు, రఘు, గడ్డం నారాయణ, దేవయ్య, ప్రెస్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

మహాశివరాత్రి ప్రచార ప్రకటనల్లో దేవస్థానం ఈవో ద్వారానే మంజూరు చేయాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన టి యు డబ్ల్యూ జే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా

రాజన్న సిరిసిల్లా, జనవరి 28 (నేటినిజం ప్రతినిధి): సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి మహా శివరాత్రి జాతర కు సంబంధించిన ప్రచార ప్రకటనలను స్థానిక ఆలయ కార్యనిర్వహణాధికారి ద్వారానే మంజూరీ చేయించాలని జిల్లా కలెక్టర్ డి. కృష్ణ భాస్కర్ కు టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు,వేములవాడ ప్రెస్ క్లబ్ క్లబ్ అధ్యక్షులు లాయక్ పాషా గురువారం వినతిపత్రం అందజేశారు. రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ కార్యక్రమాలను ప్రపంచానికి చాటి చెప్పే మీడియా సాధనాలైన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ నెట్ వర్క్ ల అర్హతను బట్టి ప్రకటనలు జారీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికే వేదిక

-మంత్రి శ్రీనివాస గౌడ్ వెల్లడి

మహబూబ్నగర్,జనవరి28(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసమే ప్రజావేదిక కార్యక్రమం ప్రారంభించినట్లు మంత్రి శ్రీనివాస్గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆన్లైన్ ఫిర్యాదుల సేకరణ ప్రజా వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, అడిషనల్ కలెక్టర్లు తేజస్ నందలాల్ పవార్, సీతారామరావుతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్గౌడ్ మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం చేసేందుకే ప్రజా వేదిక కార్యక్రమం చేపట్టాము అని స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్య పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ ఉంటుందన్నారు. ప్రతి గురువారం అధికారులు, మంత్రిగా తాను ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. చిన్న జిల్లాల ఏర్పాటుతో అధికారులు అందుబాటులో ఉంటున్నారు. సామాన్యుడికి మరింత చేరువ కావాలనే ఉద్దేశ్యంతో ప్రజావేదిక కార్యక్రమం చేపట్టాము అని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా ఫిర్యాదులు కూడా తీసుకొని సంబంధిత ఎమ్మెల్యే, అధికారులకు పంపిస్తామన్నారు. వైద్య సహాయం కోసం ఎమ్మెల్యే కార్యాలయంలో 24 గంటలు సంప్రదించవచ్చు అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

దేశం అబ్బురపడేలా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 28: రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున 125 అడుగులతో ఏర్పాటు చేస్తున్నామని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై కొత్తగా కడుతున్న సచివాలయం సమీపాన 11.4 ఎకరాల్లో గొప్పగా ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు అధికారులతో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సచివాలయం సమీపాన 11.4 ఎకరాల్లో కొత్తగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహాల్లో దేశంలోనే అతి పెద్దదిగా పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహం నిర్మాణంతో భాగ్యనగరానికి మరింత శోభ పెరుగుతుంది. హైదరాబాద్ నగరం పేరు ప్రఖ్యాతలు, ప్రతిష్ఠ మరింత పెరుగుతుందన్నారు. దేశ విదేశాలకు చెందిన పర్యాటకులు తరలివస్తారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఉన్నతికి సీఎం చిత్తశుద్ధితో పాటుపడుతున్నారు. మార్చిలో టెండర్లు పిలిచి, వచ్చే ఏడాది మార్చికి పూర్తి చేస్తామన్నారు.

దీనిని దేశం అబ్బురపడే విధంగా ఏర్పాటు చేస్తామని, వరినరాలను వచ్చదనంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు. 50అడుగుల ఎత్తులో పార్లమెంట్ను పోలిన పీఠం నిర్మించి, దానిపై 125 అడుగుల విగ్రహాన్ని నిలుపుతామని కొప్పుల వివరించారు. ఇందులో మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, ఎగ్జిబిషన్, గ్రంథాలయం, ధ్యానమందిరం, అంబేద్కర్ జీవిత విశేషాలతో రూపొందించిన లేజర్ షో, క్యాంటీన్, వాష్ రూంలు, సువిశాలమైన పార్కింగ్ తదితర ఏర్పాట్లు ఉంటాయని మంత్రి చెప్పారు.

ఏకగ్రీవాల పేరుతో అక్రమాలు: దేవినేని

అమరావతి,జనవరి28(ఆర్ఎన్ఎ): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏకగ్రీవాల పేరుతో జగన్ ప్రభుత్వం అక్రమా లకు పాల్పడుతోందని తెలుగుదేశం పార్టీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమ ఆరోపిం చారు. వైసీపీ చెప్తున్న ఏకగ్రీవాలు ప్రజామో దంతో జరిగినవి కాదన్నారు. దౌర్జన్యాలు, దాడులతో బలవంతపు ఏకగ్రీవాలు చేసుకు న్నారని విమర్శించారు. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో ఏకగ్రీవాలు జరగలేదని, ఇటీవ ల జరిగిన విధ్వంసాలే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. అధికార యంత్రాంగాన్ని దుర్వి నియోగం చేస్తున్నారని అన్నారు. వైసీపీ అ ధికారంలోకి వచ్చాక అభివృద్ధి కుంటు పడిం దని విమర్శించారు. జగన్ అధికారం లోకి వచ్చిన 20 నెలల్లో రాష్ట్రంలో ఒక్క అబి, వృ ద్ధి కార్యక్రమమైనా ఉందా? అనిప్రశ్నించారు.

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయితిరాజ్ ఎఇ

ఆదిలాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): బిల్లుల చెల్లింపునకు కాంట్రాక్టర్ నుంచి డబ్బులు తీసుకుంటూ ఆదిలాబాద్ రూరల్ పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్ గురువారం అవినీతి నిరోధకశాఖ అధికారులకు చిక్కాడు. చేసిన రోడ్డు పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించేందుకు కాంట్రాక్టర్ నుంచి లంచం రూ.2లక్షలు డిమాండ్ చేశాడు. దీంతో కాంట్రాక్టర్ అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలోనే ఏఈ చంద్రశేఖర్ గుత్తేదారు వద్ద నుంచి రూ.2లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు.

సబ్సిడీ ఎత్తివేతతో పార్లమెంటులో కొత్త మెనూ

ఏటా ప్రభుత్వానికి 8కోట్ల మిగులుబాటు

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): పార్లమెంట్ క్యాంటీన్లో సబ్సిడీ ఎత్తేస్తున్నట్లు జనవరి మొదట్లోనే స్పీకర్ ఓం బిర్లా చెప్పిన విషయం తెలిసిందే. సబ్సిడీ ఎత్తేసిన తర్వాత కొత్త ధరలతో మెనూ ఏర్పాటు చేయడం జరిగింది. పార్లమెంట్ బ్జడెట్ సెషన్ ప్రారంభమయ్యే జనవరి 29 నుంచే.. కొత్త మెనూ ప్రకారం పెరిగిన ధరలు కూడా అమల్లోకి రానున్నాయి. కొత్త ధరల ప్రకారం శాఖాహార భోజనానికి పంద రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక గతంలో రూ.12గా ఉన్న ఉడకబెట్టిన కూరగాయల ధరను రూ. 50కి పెంచారు. ఇన్నాళ్లూ పార్లమెంట్ క్యాంటీన్లో హైదరాబాద్ మటన్ బిర్యానీ రూ. 65కే లభించేది.. ఇప్పుడు దాని ధర రూ. 150కి చేరింది. ఇక అతి తక్కువగా ఉన్నదల్లా ఒక చపాతీ ధర మాత్రం రూ.3గా ఉండగా, నాన్వెజ్ బఫేనే ఎక్కువ ధరగా నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు నాన్వెజ్ బఫే కోసం ఎంపీలు కచ్చితంగా రూ.700 చెల్లించాల్సిందే. మెనూలో ఇదే అత్యధిక ధరగా ఉన్నది. ఇలా సబ్సిడీని ఎత్తేయడం వల్ల లోక్సభ సెక్రటేరియట్కు ఏడాదికి ఎనిమిదికోట్ల రూపాయలు మిగలనున్నది.

వ్యాక్సిన్ వేయించుకున్న కస్టమర్లకు ఆఫర్

దుబాయ్ రిసార్ట్ ఆఫర్ ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి28(ఆర్ఎన్ఎ): చైనాలో పుట్టిన కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించింది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ఈ మహమ్మారి బారిన పడగా.. లక్షల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మహమ్మారిని అంతం చేసేందుకు ప్రస్తుతం కొన్ని వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే చాలా దేశాలు వ్యాక్సినేషన్ పక్రియను మొదలు పెట్టేశాయి. అయితే.. కొన్ని చోట్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయన్న ప్రచారం వల్ల చాలా మంది వ్యాక్సిన్ను వేయించుకోవడానికి ఇష్ట పడడం లేదు. ఈక్రమంలో వ్యాక్సిన్పై అవగాహన పెంచేందుకు ప్రభుత్వంతో పాటు కొన్ని సంస్థలు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. యూఏఈ ప్రభుత్వం కూడా అక్కడి ప్రజలకు వ్యాక్సిన్ అందిస్తోంది. ఇప్పటి వరకు దాదాపు 27లక్షల మందికి వ్యాక్సిన్ను వేశారు. నిరంతర వ్యాక్సిన్ అందించేందుకు యూఏఈ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వివిధ దేశాల నుంచి వ్యాక్సిన్ ను దిగుమతి చేసుకుంటోంది. ఈ వ్యాక్సినేషన్ పక్రియ మరింత వేగంగా సాగేందుకు యూఏఈలోని ప్రైవేటు సంస్థలు ప్రభుత్వానికి సహాయం అందిస్తున్నాయి. ఇందులో భాగంగా దుబాయ్లోని బాబా ఆల్ షామ్స్ అనే రిసార్ట్ కొత్త ఆఫర్ను ప్రకటించింది. వ్యాక్సిన్ వేయించుకున్న కస్టమర్లకు తమ హోటల్లోని అన్ని బుకింగ్స్పై 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్టు ప్రకటించింది. ఈ ఆఫర్ ద్వారా కొంతమంది అయినా సరే.. స్వయంగా వెళ్లి వ్యాక్సిన్ వేయించుకుంటారన్న ఆశాభావాన్ని హోటల్ యాజమాన్యం వ్యక్తం చేసింది.

వివాహితకు సెక్స్ వేధింపులు

యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

రంగారెడ్డి,జనవరి28(ఆర్ఎన్ఎ): ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామానికి చెందిన ఓ వివాహితను పొరుగింటి యువకుడు లైంగిక వేధింపులకు గురి చేశాడు. తనతో శృంగారం చేయాలని, లేని యెడల వేరొకరితో అక్రమ సంబంధం కొనసాగిస్తుందని మీ భర్తకు చెప్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో ఇంట్లోకి వెళ్లి వెకిలి చేష్టలకు పాల్పడుతుండటంతో.. వివాహిత విసుగు చెంది మందలించింది. దీంతో కోపం పెంచుకున్న ఆ యువకుడు రూ. 3,400లకు ఓ ఆప్ కాల్సను డౌన్లోడ్ చేసుకుని దాని ద్వారా ప్రయివేటు నంబర్లతో ఆ వివాహితకు, ఆమె భర్తకు ఫోన్లు చేసి అసభ్యకరంగా మాట్లాడటం మొదలు పెట్టాడు. విసిగిపోయిన ఆ దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి.. నిందితుడు కొరమోని భరత్ని బుధవారం అదుపులోకి తీసుకున్నారు.

జిల్లా బిజెపిలో ముసలం

-పార్టీ అధ్యక్షపదవికి రాజీనామా చేసిన సోమారపు

పెద్దపల్లి,జనవరి28(ఆర్ఎన్ఎ): జిల్లా బీజేపీలో ముసలం రాజుకుంది. జిల్లా అధ్యక్ష పదవికి మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను అధిష్టానానికి పంపించారు. పార్టీ శ్రేణులు సహకరించడం లేదని, పార్టీ కార్యకలాపాలు తెలియకుండా జరుగుతున్నాయని, వ్యతిరేక గ్రూపులు కడుతున్నారని సోమారపు సత్యనారాయణ చెబుతున్నారు. నాలుగు నెలల క్రితం జిల్లా అధ్యక్షుడిగా వేసిన కమిటీని అధిష్టానం ఆమోదించని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో తన సేవలని సద్వినియోగం చేసుకోవడం లేదని భావించి సత్యనారాయణ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.

మొక్కల పెంపకంతోనే మంచి భవిష్యత్

ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితులు రాకుండా చూసుకోవాలి
నర్సరీ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో నర్సరీ మేళాను ప్రారంభించి మొక్కలను పరిశీలిస్తున్న మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జనవరి28(ఆర్ఎన్ఎ): మొక్కలు పెంచడమంటే భవిష్యత్ తరాలకు తరగని ఆస్తి ఇచ్చినట్లే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్రావు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో మొక్కల పెంపకాన్ని చేపట్టాలని, తద్వారా ఆహ్లాద వాతావరణాన్ని ఆస్వాదించాలన్నారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన అఖిల భారత ఉద్యానవన ప్రదర్శనను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ ప్రద్శన ఫిబ్రవరి 1వరకు కొనసాగనుంది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అడవు ల పునరుద్ధరణ చేపట్టి, పచ్చదనం పెంపు నకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి పట్టణంలో నర్సరీలను ఏర్పాటు చేస్తున్న ట్లు పేర్కొన్నారు. పచ్చదనానికి స్థానిక సంస్థల బడ్జెట్లో పదిశాతం నిధులు కేటాయిం చినట్లు చెప్పారు. మొక్కలు పెంచడమంటే భవిష్యత్ తరాలకు తరగని ఆస్తి ఇచ్చినట్లేనని, ఆస్తులు ఇచ్చినా నిలుపుకుంటారో లేదో తెలియదన్నారు. డబ్బులు పోతే సంపాదించుకోవచ్చని, కానీ ఆరోగ్యం పోతే తిరిగి రాదన్నారు. మంచి పర్యావరణంతోనే మనిషి ఆరోగ్యం ముడిపడి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం దీన్ని గుర్తించే హరితహారం, సామాజిక అడవుల పెంపకం, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు ందన్నారు. నగర, పట్టణ స్థానిక సంస్థలు తప్పనిసరిగా పది శాతం నిధులు పర్యావ రణ పరిరక్షణకు వినియోగించాలని చట్టం తెచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణేనన్నారు. మొక్కలు పెంచడం మన వ్యక్తిగత బాధ్యత అన్నారు. ప్రస్తుతం వాటర్ బాటిల్స్ కొనడం మనం చూస్తున్నావని, మొక్కలు పెంచక పోతే భవిష్యత్లో ఆక్సిజన్ కొనుక్కోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందేమోనన్నారు. ప్రకృతిని ప్రేమించడం అంటే సమాజాన్ని ప్రేమించడమేనని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 120 స్టాల్స్ను హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగర వాసుల కోసం మేళా లో ఏర్పాటు చేశారని, తీరిక లేని పనులతో ఉండే నగర వాసులు ఇంట్లో మొక్కలు పెంచితే పని ఒత్తిడిని జయిస్తారని మంత్రి పేర్కొన్నారు. కిచెన్ గార్డెన్, రూఫ్ గార్డెన్ ట్రెండ్ను నగర వాసులు అనుసరిస్తు న్నారన్నారు. అందరూ విధిగా పాటించడంతో పాటు మొక్కల పెంపకాన్ని పిల్లలకు నేర్పించాలని కోరారు. మొక్కలు ఆనందాన్ని, మానసికోల్లాసాన్ని కలుగజేస్తాయని చెప్పారు. మేళాలో ఆర్గానిక్, బోన్సాయ్, ఔషధ, అన్ని రకాల పూల, పండ్ల మొక్కలతో పాటు పెంపకానికి అవసరమైన పనిముట్లు అందుబాటులో ఉన్నాయి.

పల్లె ప్రగతి పంచ సూత్రాలు

పంచాయితీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల
దౌర్జన్యాలతోనే ఏకగ్రీవాలు
ప్రభుత్వ తీరుపై మండిపడ్డ చంద్రబాబు

అమరావతి,జనవరి28(ఆర్ఎన్ఎ): వైసీపీ చెప్తున్న ఏకగ్రీవాలు ప్రజల ఆమోదంతో జరిగేవి కాదని... దౌర్జన్యాలు, దాడులతో భయపెట్టి చేసే బలవంతపు ఏకగ్రీవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఇందుకు ఇటీవల జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ విధ్వంసాలే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వివిధ ఘటనలకు సంబంధించిన వీడియోలను మీడియా సమావేశంలో టీడీపీ అధినేత ప్రదర్శించారు. ప్రజల ఆమోదం లేని ఈ తరహా ఏకగ్రీవాలు ఉపేక్షించేది లేదు ఖబద్దార్ అంటూ హెచ్చరించారు. ప్రజాస్వామ్యం ఏ విధంగా ఖూనీ అయిందో ఈ ఘటనలే ఉదాహరణ అని అన్నారు.

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టీడీపీ మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతి-పంచ సూత్రాల పేరుతో, ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో మేనిఫెస్టో విడుదల చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో సమర్థవంతమైన పాలన కోసమే ఈ పంచ సూత్రాలని అన్నారు. ఇందులో భాగంగా ఉచిత కుళాయిలతో రక్షిత మంచినీరు అందిస్తాం, భద్రత-ప్రశాంతతకు భరోసా కల్పిస్తాం, ఆలయాలపై దాడులు అరికట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తాం, స్వయం సంవృద్ధి కార్యక్రమంలో భాగంగా..వ్యవసాయ మోటార్లకు మీటర్లను అడ్డుకుంటాం, ఆస్తి పన్ను తగ్గించి పౌర సేవలు అందిస్తాం.. స్వచ్ఛత పరిశుభ్రత పాటిస్తూ ఆదర్శ గ్రామలు తీర్చిదిద్దటమే లక్ష్యమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఇకపోతే ఏకగ్రీవాలపై మాట్లాడుతూ .. 2014లో 2.6శాతం ఎంపీటీసీలు ఏకగ్రీవమైతే... 2020లో 20శాతం పైగా ఎలా చేయగలిగారని ప్రశ్నించారు. 2014లో ఒక్క జడ్పీటీసీనే ఏకగ్రీవమైతే ఇప్పుడు వదుల సంఖ్యలో ఎలా చేయగలిగారని నిలదీశారు. మొత్తం 2700పైగా దౌర్జన్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. 20నెలల్లో ఏం చేసారని ఓటేయాలని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో అనేక రంగాల్లో నెంబర్ 1గా రాష్ట్రాన్ని నిలిపామని చెప్పుకొచ్చారు. 25వేల కిలోమీటర్లకు పైగా రోడ్లు వేస్తే 20నెలల్లో ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు వేశారని చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో దేవాలయాలు, దేవుడి విగ్రహాల ధ్వంసం.. చాలా అనాగరికంగా జరిగే పరిస్థితి నెలకొందని చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. తాను రామతీర్థం వెళ్లకుండా ఉండి ఉంటే.. ఈ పరిస్థితిని ప్రభుత్వం కంట్రోల్ చేసి ఉండేదా? అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు 125 ఆలయాలపై వరుసగా దాడులు జరిగాయని, ఇప్పుడెందుకు నిలిపివేశారని నిలదీశారు. ప్రభుత్వం చేసిన కుట్రను తాను బయటపెట్టడంతో భయపడిందని అన్నారు. అందుకే ప్రజలకు భరోసా ఇస్తున్నా.. గ్రామాల్లో ప్రార్థనాలయాలను (దేవాలయం, మసీదు, చర్చి) కాపాడే బాధ్యత సర్పంచ్లు తీసుకుంటారని చంద్రబాబు అన్నారు. ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు పెడతారని, ఎవరన్నా రావాలంటే భయపడే పరిస్థితి వస్తుందన్నారు. అలాగే గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులు వేస్తామని, భూకబ్జాలను కాపాడతామని, రౌడీయిజాన్ని అరికడతామని చంద్రబాబు చెప్పారు.

పంచాయితీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడండి

గవర్నర్ను కోరిన బిజెపి, జనసేన పార్టీలు

విజయవాడ,జనవరి28(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు సజావుగ ఆనిర్వహించేలా చూడాలని బిజెపి,జనసేనలు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ను కోరాయి. ఎలాంటి దౌర్జన్యాలు లేకుండా చూడాలన్నారు. గతంలో జరిగిన పలు సంఘటనలను ఈ సందర్భంగా ఉదాహరించారు.

జనసేన, బిజెపి నేతలు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ను గురువారం కలిశారు. రాష్ట్రంలో తాజాగా నెలకొన్న పరిస్థితులను గవర్నర్కు వివరించారు. గవర్నర్తో భేటీ అనంతరం జనసేన నేత నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు వివరించామన్నారు. గతంలో నామినేషన్లు కూడా వేయకుండా అధికార పార్టీ అడ్డుకున్నారన్నారు. ఈసారి అలాంటి పరిస్థితి లేకుండా చూడాలని గవర్నర్ను కోరామన్నారు. ఏకగ్రీవాలు సహజమే అయినా.. ప్రలోభ పెట్టి, భయపెట్టి చేయాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాలలో జరిగిన ఘటనలు కూడా వివరించామని తెలిపారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇంకా ఇవ్వని సాయం గురించి, ఆలయాలపై జరుగుతున్న దాడుల గురించి కూడా వివరించామన్నారు. వాలంటీర్ల ద్వారా అధికార పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఎన్నికల కమిషన్కు అధికార యంత్రాంగం సహకరించాలని, అన్ని వ్యవస్థలూ సజావుగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరామన్నారు. బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ అనేక అరాచకాలకు పాల్పడిందన్నారు. ఈసారి అలా జరగకూడదనే గవర్నర్ను కలిశామని చెప్పారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరిగేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరామన్నారు. ఆలయాలపై దాడుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని, ఎక్కడా కూడా సిట్ వేసి, విచారణ వేగవంతం చేయలేదని వివరించారు. తాము ప్రజా ఉద్యమానికి పిలుపునిస్తే హౌస్ అరెస్టులు చేస్తున్నారని, బిజెపి పాత్ర ఉందని చెప్పడం ప్రభుత్వం నీతి బాహ్యమైన చర్య అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మత విద్వేషాలను ప్రభుత్వమే రెచ్చగొడుతోందని ఆరోపించారు. చర్చి ఫాదర్లకు కూడా ప్రజా ధనం ఎందుకు పంచుతున్నారని అన్నారు. మత మార్పిడులు ప్రోత్సహించేలా ప్రభుత్వం చేస్తుందా?.. వీటిపై సిఎం జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆన్లైన్లో నామినేషన్ల విధానాన్ని అమలు చేయాలని, ఎన్నికలు సవజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని గవర్నర్ను కోరామని చెప్పారు.

ఇన్నాళ్లూ వారు నిద్రపోయారా

బాబు,నిమ్మగడ్డలపై మరోమారు విజయసాయి ఫైర్

అమరావతి,జనవరి28(ఆర్ఎన్ఎ): టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్పై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని 2018లోనే హైకోర్టు ఆదేశించినా నిమ్మగడ్డ పట్టించుకోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో ఆఖరిసారి ఎన్నికలు జరిగాయి. రెండున్నరేళ్లుగా బాబు డైరెక్షన్ ఇవ్వలేదని నిమ్మగడ్డ నిద్రపోయాడు. ఇప్పుడు కరోనా టైంలో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడని' విజయసాయిరెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు ఇన్నాళ్లు కరోనా భయంతో పక్క రాష్ట్రంలో దాక్కున్నారు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల కోసం గ్రామాలపై దండెత్తడానికి వస్తారు. వలస పక్షుల్లాగా ఏడాదికోసారి వచ్చి కలిసి మెలిసి జీవిస్తున్న వారి మధ్య కలహాలు పెడతారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తరిమికొట్టాలి.' అని ఆయన పిలుపునిచ్చారు.

అధికారులను బ్లాక్మెయిల్ చేస్తున్న నిమ్మగడ్డ

-మండిపడ్డ మంత్రిపెద్దిరెడ్డి

తిరుపతి,జనవరి28(ఆర్ఎన్